తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 06 డిసెంబర్ 2024 | పేజీలు-18

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి )**

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి నిన్న బిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నర్సారెడ్డి భూపతిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులను తీవ్ర స్థాయిలో హెచ్చరించడం జరిగింది.విధ్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ సిద్దాంతం కోసం పనిచేస్తూ నేటికీ కాంగ్రెస్ పార్టీని ఆంటీ పెట్టుకుని ఉంటూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అన్నివిధాలుగా అండగా ఉంటున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి - మిగతా2లో




# ఆధునిక సౌకర్యాలతో కామారెడ్డి రైల్వే స్టేషన్

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద**

**కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి**

**రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యం మరియు సౌలభ్యం కల్పించే దృక్పథంతో శరవేగంగా జరుగుతున్న పునరాభివృద్ధి పనులు.**

భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో రూపాంతరం చెందుతుంది. ఈ దిశలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా “అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” (ఏ.బి.ఎస్.ఎస్.) కింద 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఎంపిక చేసి పునరాభివృద్ధి చేస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకం ఊపందుకుంది. ప్రస్తుతం పెద్ద ఎత్తున చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్న ప్రధాన పునరాభివృద్ధి - మిగతా2లో



PROPOSED FRONT ELEVATION FOR KAMAREDDI RAILWAY STATION

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వ లక్ష్యం



అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం,అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సభాపతి ప్రారంభించారు.

# ఆధునిక సౌకర్యాలతో కామారెడ్డి రైల్వే స్టేషన్

-మొదటిపేజీ తరువాయి

పనులు కూడా ఉన్నాయి. వీటితోపాటు జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి స్టేషన్ అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా రూపొందించబడింది. భారత రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిచేయడం లక్ష్యంగా పెట్టుకుని ఏ.బి.ఎస్.ఎస్.విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌లలో పాట్రోనేజ్ పెంపొందించే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింది పునరాభివృద్ధికై ఎంపిక చేసిన 40 రైల్వే స్టేషన్‌లలో కామారెడ్డి స్టేషన్ ఒకటి. తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు కామారెడ్డి పట్టణం ప్రధాన జిల్లా కేంద్రం . 1896 సంవత్సరంలో 629 కి.మీ పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం ప్రారంభించబడింది. ఇది దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉంది. ఇది పూర్వం నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్.) మరియు గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్- మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్–మన్మాడ్ తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న ఒక ముఖ్యమైన రైలు మార్గం. సికింద్రాబాద్–మన్మాడ్ రైలు మార్గం కామారెడ్డిని కలుపుతూ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను మరియు ప్రయాణీకులకు రవాణా సేవలను అందించే ప్రధానమైన వనరు .అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు :

కామారెడ్డి రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలో నాన్–సబర్బన్ గ్రేడ్–4 (ఎన్.ఎస్.జి.–4)గా వర్గీకరించబడింది.

కాచిగూడ – ముదే?డ్ మార్గంలోనున్న ఈ స్టేషన్ కామారెడ్డి మరియు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రయాణికులకు సేవలను అందిస్తుంది.

ఈ స్టేషన్‌లో సికింద్రాబాద్, నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూరు మొదలైన అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లు కూడా ఆగుతాయి.

ఈ స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద సుమారుగా రూ. 39.84 కోట్లతో పునరాభివృద్ధి చేయడానికి గుర్తించబడింది .

ప్రతిపాదిత పనులు

సుమారు 360 చ.మీ. విస్తీర్ణంతో స్టేషన్ భవన పునరాభివృద్ధి.

స్టేషన్ ప్రాంగణం అభివృద్ధి (సుమారు 2450 చ.మీ.లు )

స్టేషన్ మొదటి ప్రవేశ ద్వారం సౌకర్యాల అభివృద్ధి.

రెండవ ప్రవేశం ఏర్పాటు మరియు ఇప్పటికే ఉన్న షెడ్‌ను బుకింగ్ కార్యాలయంగా మార్చడం.

మొదటి ప్రవేశంలో జి.ఆర్.పి. కార్యాలయాన్ని కూల్చివేయడం పూర్తయింది మరియు ట్రాక్ మెషిన్ విశ్రాంతి గదిని జి.ఆర్.పి. కార్యాలయంగా మార్చడం పురోగతిలో ఉంది.

ప్రయాణీకుల సౌకర్యార్థం 3 లిఫ్టులు %ు% 2 ఎస్కలేటర్ల ఏర్పాటుతో పాటు 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన నిర్మాణం.

ప్లాట్‌ఫారమ్ ఉపరితల మెరుగుదల.

ప్లాట్‌ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.

దివ్యాంగుల సౌకర్యాలతో సహా టాయిలెట్ల మెరుగుదలలు మరియు నిర్మాణం.

స్టేషన్ ప్రాంగణంలో కళలు మరియు సంస్కృతిని వర్ణించడం.

ప్రయాణీకులకు అనుకూలంగా కోచ్ ల ను తెలిపే మరియు రైళ్ల రాకపోకలను తెలియజేసే సూచిక బోర్డులు.

వి.ఐ. పి.లాంజ్ అభివృద్ధి పనులు పూర్తి చేయబడినాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో అన్ని పనులు ఏకకాలంలో శర వేగంగా జరుగుతున్నాయి

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

ఇకపై ఆరోపణలు చేసే ముందు వారి స్థాయి తెలుసుకుని మాట్లాడాలని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్, నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం ముదిరాజ్ ,జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్ ,మైనారిటీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సమీర్ ఖాన్,రాష్ట్ర ఓబిసి సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్,మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ బత్తుల చిరంజీవి,దుండిగల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఫాతిమా,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు దాసరి మహేశ్,మాజీ వార్డ్ సభ్యులు పరశురాం గౌడ్,సీనియర్ నాయకులు జక్కుల మల్లేశ్,పి ఎ సి స్ సభ్యులు శ్రీనివాస్,ధర్మారెడ్డి, రవి నాయక్,బండ్ల విజయ్ కుమార్మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కింద తెలిపిన విషయాలను ప్రస్తావించడం జరిగింది.లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఎమ్మెల్యే చెంచాల అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాము.– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.ఎమ్మెల్యే కబ్జాలపై ప్రశ్నించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆరోపణలకు సమాధానం చెప్పకుండా అదే కబ్జాలు చేసిన చెంచాలతో అసత్యాలు మాట్లాడించిన ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా?మీరు కబ్జాలు చేసిన భూముల వద్దనే తేల్చుకోవడానికి మీరు సిద్ధమా??దమ్ముంటే చేసిన ఆరోపణలు నిజం కావని నిరూపించంచండి అంతే కానీ మా నాయకులపై మీ చెంచాలతో అసత్య ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ అని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తార్పున హెచ్చరిస్తున్నాము.రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ అని సంకలు గుద్దుకుంటున్నారు కదా.ఆనాడు ప్రజలను,కుల సంఘాలను కాలనీ అసోసియేషన్ లను మభ్యపెట్టి ఓట్లు సంపాదించి నేడు విర్రవీగుతున్న మీకు దమ్ముంటే రాజీనామా చేసి రండి ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం, ప్రజలు మీ వైపు ఉన్నారో లేక మా వైపు ఉన్నారో అని గడిచిన పదేళ్ళు అధికారాన్ని అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా భూకబ్జాలు,సెటిల్మెంట్లు చేసి సంపాదించిన అక్రమ డబ్బు మదం తో మాట్లాడుతున్న మీరు, మీ ఎమ్మెల్యే వెంట ఉన్నది ఎంత మందో ఒకసారి లెక్కపెట్టుకోండి. కనీసం మీ పార్టీ లో గెలిచిన కార్పొరేటర్లు కూడా మీ ఎమ్మెల్యే వెంట తిరుగుతలేరు అంటే మీరే అర్థం చేసుకోండి.1986లో ఎన్ఎస్‌యూఐ తరపున కాలేజీ ఎన్నికలలో గెలిచినప్పటి నుండి ఈరోజు వరకు కాంగ్రెస్ కండువా మాత్రమే కప్పుకున్న నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి కానీ మీ ఎమ్మెల్యే తన వ్యక్తిగత స్వార్థం కోసం అధికారంకోసం అవసరానికి తగ్గట్టుగా పార్టీలు మారి ఇప్పుడు మీరు నీతులు చెప్తున్నారా?కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు పార్టీని వదిలివెళ్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యతను భుజాన ఎత్తుకుని న్యోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులకు మనోధైర్యాన్ని ఇస్తూ మీ పార్టీ,మీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ అరచకలపై పోరాటం చేసి మీకు చెమటలు పట్టించిన విషయాన్ని అప్పుడే మర్చిపోయి ఇప్పుడు ఏమి తెలియనట్టు మాట్లాడటం మీ అహంకారానికి నిదర్శనం. 1986–1987లోనే ఎన్ఎస్‌యూఐ తరపున మహబూబ్ కాలేజీ ఎన్నికలలో ఉపాధ్యక్షునిగా,1987–1988 లో అధ్యక్షునిగా గెలిచారు నర్సారెడ్డి భూపతి రెడ్డి . అప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఉన్న కే.ఎమ్ ప్రతాప్ మరియు కె.ఎమ్ పండు కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకమలలో పాల్గొనడం జరిగింది. ఒక నాయకుడి వెంట పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటే కూడా జీతం తీసుకున్నాడు అని అంటే మీరు చేస్తున్న చెంచాగిరిని ఏమనలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము.ఒక సినీ హీరో వల్ల ఆస్తిని అనుభవిస్తున్నామని ఆరోపిస్తున్న వారికి సూటిగా సమాధానం చెప్తున్నామ్. న్యాయంగా అదే సినీ హీరో స్నేహితుడి దగ్గరి నుండి భూమిని కొనుగోలు చేసామే తప్ప ఎవరిని కూడా మోసం చేయలేదనే విషయాన్ని సూటిగా తెలియచేస్తున్నాము.

ఐనా బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చెయ్యడం,డబ్బులు ఇవ్వని బిల్డర్లను ముప్పు తిప్పలు పెడుతూ నిర్మించిన భవనాల వద్దకు అధికారులను అడ్డం పెట్టుకుని జేసిబిలు పంపించి డబ్బులు వసూలు చేసే మీ లాంటి వారు మోసం,నమ్మక ద్రోహం లాంటి మాటలు మాట్లాడితే వాటికే అవమానం అని తెలియచేస్తున్నాము.

గడిచిన పదేళ్ళు అధికారాన్ని అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా మీరు చేసిన భూకబ్జాలపై పోరాటాన్ని ప్రకటిస్తున్నాము. మీరు కబ్జా చేసిన భూముల వద్దనే నుండి కాంగ్రెస్ శ్రేణులు అందరం కూడా కూర్చుని వాటిని కూలగొట్టి మిమ్మల్ని జైలు ఊచలు లెక్కపెట్టేలాగా చేసేవరకు కూడా ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే/ ఎమ్మెల్సీ మరియు వారి అనుచరులు గత తొమ్మిది సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ లో దాదాపు 1200 ఎకరాలు కబ్జా చేసింది నిజం కాదా? ప్రజలందరికీ తెలిసినది నగ్నసత్యం. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రశ్నించిన వ్యక్తులపై ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించింది నిజం కాదా? ప్రస్తుతం బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్న కేపీ వివేకానంద ఎన్ని పార్టీలు మారిండో అందరికీ తెలిసిందే కదా! పార్టీలు ఫిరాయించినోడే నీతులు చెప్తుంటే వినాల్సిన కర్మ కుత్బుల్లాపూర్ ప్రజలకు వచ్చింది?

లికుత్బుల్లాపూర్ పరిధిలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అధికారం పోగానే వాళ్లు చేసిన అక్రమాలకు భయపడి కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని బ్రతిమిలాడుకున్నది నిజం కాదా?

లిగత తొమ్మిది సంవత్సరాల్లో ప్రభుత్వ భూములు చెరువులు పార్కులు కబ్జాలు ప్రత్యక్ష,పరోక్ష సహకారం అందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనుచరులు (కబ్జాదారులు) కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాల కట్టడి, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వల్ల ఉపాధి కోల్పోయి మతిభ్రమించి పిచ్చి పిల్ల నా కొడుకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాజీ నర్సారెడ్డి భూపతి రెడ్డి గారిపై పిచ్చి కూతలు కూస్తున్న టిఆర్ఎస్ పిల్లకోతులకి వీపులు పగులుతాయని %ు% ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేసిన అక్రమాలపై అతి త్వరలోనే ప్రజాక్షేత్రంలో చట్ట పరంగా శిక్ష పడుతుందని హెచ్చరిస్తున్నాము.

లినర్సారెడ్డి భూపతిరెడ్డి విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘం నాయకుడుగా ఎన్నికైనప్పుడు మీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిక్కర్ కూడా సరిగా తోడుకోలే!

రాజకీయ గురువులకి సేవ చేస్తే జీతం అనే కుక్కలకి ఇప్పుడు మీరు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ దగ్గర చేసే సేవను జీతగాడు అనొచ్చా వెధవల్లారా?

లిమీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ లో దాదాపు 25 మంది అనుచరులతో 900 ఎకరాలకు కబ్జ పెట్టించి కమిషన్లు తీసుకున్నది నిజం కాదా?

లి94 చెరువుల్లో 9 సంవత్సరాల్లో కబ్జాలకు సహకరించాడు గానీ ఒక్క చెరువునైనా కాపాడి సుందరీకరించాడా చేతగాని ఎమ్మెల్యే?

లిఎస్ ఎన్ డి పి(స్ న్ డి పి ) మొదలుపెట్టి కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు దండుకొని ఎస్ఎన్ డిపి((స్ న్ డి పి ) ఎందుకు పూర్తి చేయలేదుఎంఎల్ఏ?

లినర్సారెడ్డి భూపతిరెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్త, పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం ఎంతో శ్రమించి,పార్టీ అధికారం రావడానికి రేవంత్ రెడ్డి పాదయాత్రకి అండదండగా నిలబడింది నిజం కాదా రా వెధవల్లారా?

లికబ్జాలు చేసుకోవడానికి, కేసులకు భయపడి పార్టీ మారుతామని మీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లాగా నర్సారెడ్డి భూపతిరెడ్డి కాదురా బాబు పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన నాయకుడు?

లిరేవంత్ రెడ్డి అన్న పాదయాత్రకి మొదటి నుండి చివరి వరకు పార్టీ కోసం పని చేసిన నాయకుడు భూపతి రెడ్డి అన్న?

లిఅన్నా అని తన దగ్గరకు వచ్చిన వారికి అధికారం ఉన్నా లేకపోయినా పనిచేసి పెట్టే నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి

## వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా అనిల్ కుమార్ గౌడ్ ఎన్నిక

బషీరాబాద్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలక్షన్ లో వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా బషీరాబాద్ మండలం నావల్గా గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నాకు మీ యొక్క అమూల్యమైన 1699 ఓట్లు వేసి గెలిపించిన వికారాబాద్ జిల్లా అక్క చెల్లెలికి,అన్న తమ్ముళ్ళకి అందరికీ మరియు ఈ ఎలక్షన్ లో నాకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మరియు సహకరించిన కాంగ్రెస్ ప్రతి కార్యకర్త కి నాయకులకి నాయొక్క ధన్యవాదాల అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుని సన్మానించిన మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్

-మర్పల్లి మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి



మోమిన్ పేట్ డిసెంబర్ 5( ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సహకారాలు అందించాలని మండల పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు గురువారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షునిగా ఎంపికైన సుభాష్ ని పూలమాలలు వేసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొన్ని రోజులకే యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీకి నా సేవలు అమోఘంగా అర్పిస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాలం

-పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్5 (ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సరేగూడెంలో కొత్తగూడెం శ్రీశైలం గారు మరియు గాగిల్లాపూర్ లోని తత్వమసి సన్నిధానం వారు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో చిట్యాల్ నివాసులు డప్పు భుజంగం గారి కుమరుని వివాహ వేడుకలలో పాల్గొన్నరు. ఈ సంధర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, రాము గౌడ్, సాయి యాదవ్, మరియు స్థానిక నాయకులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వ లక్ష్యం





- స్పీకర్ ప్రసాద్ కుమార్

మోమిన్పేట్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)

అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం,అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సభాపతి ప్రారంభించారు. మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర (పల్లే దవాఖాన) భవనాన్ని సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. 266 కోట్ల నిధులతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సుభాష్ గౌడ్ సురేందర్ మహంత్ స్వామి విఠల్ జనార్దన్ రెడ్డి వేమారెడ్డి మా నేయ్య యాదయ్ రఘురాం రెడ్డి ఈ వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి మహేందర్ చారి చంద్రన్న విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సుజానా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుభాష్ఎంపీడీవో విజయలక్ష్మి తహసిల్దార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానం చేసి సత్కరించిన కోలన్ హనుమంత్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి)



తెలంగాణ కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ చింతల్ పరిధిలోని వివేకానంద నగర్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సి. ఎమ్ మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పరిశుద్ధ కార్మికులకు శాల్వాతో సత్కరించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం రంగ నగర్ లో ఐ ఎన్ టి యు సి నాయకులు నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పండరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేమ్స్, శ్రీనివాస్ రెడ్డి , శ్రీనాథ్, బాల్ రెడ్డి, మధు , ప్రేమ్ , నాగరాజు ,పృధ్వి, మహిళ నాయకురాలు లలిత, లక్ష్మీ , నాగమణి, కమల తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలంలో ఘనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)



రాయికోడ్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష మనికంఠ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల భాగంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో అల్లాపూర్ గ్రామ పరిధిలోగల గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల లో పుట్టినరోజు వేడుకలను విద్యార్థులచే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ వినయ్ కుమార్, సెక్రెటరీ రవికుమార్, డైరెక్టర్ గొల్ల విట్టల్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**-భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**

**-భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు**

పటాన్ చెరు , ప్రజాజ్యోతి(డిసెంబర్05)

స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అత్యంత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయ మానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టం బడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్య నారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువులు తగ్గించి భూమిని కాపాడండి

**-మండల వ్యవసాయ అధికారి రవికుమార్**

శామీర్ పేట్, నవంబర్ 05,(ప్రజాజ్యోతి)

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని మూడుచింతలపల్లి మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు సూచించారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రపంచ మృత్తిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న భూతాపం, వాతావరణ మార్పులకు ప్రస్తుత వ్యవసాయం విధానం ప్రధాన పాత్ర పోషిస్తూందన్నారు. వీటిని ఎదుర్కొనే ధీటైన పరిష్కారం స్వదేశీ పరిజ్ఞానంతో, తక్కువ పెట్టుబడితో సేంద్రియ వ్యవసాయం ఒక్కటేనని తెలిపారు. రైతులు కేవలం ఒకే రకమైన పంటలు వేసుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని అన్నారు. నేల సారవంతం తగ్గడానికి గల కారణాలు, నేల ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన పద్ధతుల గురించి తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ భూసారాన్ని



కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఎమ్ వో లక్ష్మణ్, ఏఈవో ప్రియాంక, రైతులు సింగిరెడ్డి మల్లారెడ్డి, బుద్ది ఆంజనేయులు, బాల్ నర్సింహా, వేణుగోపాల్ రావు, సంగిశెట్టి ఆంజనేయులు, లక్ష్మయ్య, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ, శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పనులు నిలుపుదల చెయ్యండి మైనింగ్ అధికారి మధుసూదన్

**-నల్తూర్ గ్రామంలో క్రషర్ ఏర్పాటు స్థలం పరిశీలన**

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

మండల పరిధి లో ని నల్తూర్ గ్రామ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 160 లో ఏర్పాటు చేయాలనుకున్న కంకర క్రషర్ ను తాత్కాలికంగా నిలుపుదల చెయ్యాలని జిల్లా మైనింగ్ అధికారి మధు సుధన్ తెలిపారు గురువారం రోజు స్థానిక తహశీల్దార్ భిక్షపతి,గ్రామస్తుల తో కలిసి క్రషర్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితుల ను జిల్లా కలెక్టర్ కు వివరిస్తామని,పూర్తి నివేదిక వచ్చే వరకు పనులు ఆపేయాలని నిర్వాహకుల తెలిపారు,వీరి వెంట జిన్నారం ఎస్ ఐ నాగలక్ష్మి, మాజీ



సర్పంచ్ జనార్దన్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు/ప్రజాజ్యోతి



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ నేతగా గుర్తింపు పొందిన వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినాన్ని పురస్క రించు కుని, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ మంత్రి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నీలం మధు ముదిరాజ్ మాట్లాడు తూ దామోదర్ రాజనర్సింహా రాష్ట్రానికి చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో వైద్య శాఖ గణనీయమైన పురోగతి సాధించిందని ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపించిన కృషి ప్రశంసనీయమైనది. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, ఇంకా ఎన్నో విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 125 డివిజన్ గాజుల రామారంలో కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం హన్మంతన్న బస్తి వాసులతో మాట్లాడుతు మొదటి గడిచిన సం. లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకుని ప్రస్తుతం ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న రైతుభరోసా , గృహజ్యోతి పథకం, 500 రూ గ్యాస్ సిలిండర్ వంటివి పేదప్రజలకు అండగా నిలుస్తుంది రేవంత్ సర్కార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఫీద్ బేగ్, గంగుల అంజలి యాదవ్, సతీష్ బాబు, అహ్మద్, మహేష్, శ్రీనివాస్ గుప్తా, అబ్బు బక్కర్, లక్ష్మి, సావిత్రి, గఫ్ఫార్, కాజా, రహీమ్, శ్రీలత, అనిల్ రెడ్డి, ఖలీమ్, మొయిన్ ఖాన్, అహ్మద్, షేక్ సల్మాన్, రెహమాన్, అహ్మద్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**-కోలన్ హనుమంత రెడ్డి**

మేడ్చల్ ప్రతినిధి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని యూత్ కాంగ్రెస్ నాయకులు దూసకంటి కళ్యాణ్ గారి తండ్రి మరణించడం తో 10 వ రోజు వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో దుసకంటి వెంకటేష్, రవి, గిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో అభివృద్ధి ప్రారంభోత్సవాలు

**- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 5 ( ప్రజాజ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, త్వరలో రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు,పెన్షన్ ల అమలుకు త్వరలో శ్రీకారం చుడతామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రజా పాలన ఉత్సవాల సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో 15 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన రోడ్లు డ్రైనేజీ కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి ప్రారంభోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. మున్సిపాలిటీలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉన్నదని సమస్యను పరిష్కరించడానికి తమకు ఒక సంవత్సరం సరిపోలేదని, సమస్య సత్వర పరిష్కారానికి త్వరలోనేచర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందని, అర్హులందరికీ రెండు వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేశామని, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన కొనసాగించి ప్రజా కంటకంగా మారిందని, గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలకు ఏమిచ్చినా తక్కువేనని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఏమి ఆశిస్తున్నారో అవే అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో కొన్నిచోట్ల ప్రజలను తాము కలుసుకోలేకపోయామని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎంతో కష్టపడ్డారని,వారి కష్టానికి ఫలితం ఇవ్వాల్సిన బాధ్యత తమ భుజస్కందాలపై ఉందని వారి కనీస సౌకర్యాలైన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ,శానిటేషన్, వీధిదీపాలు సమస్య పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు.గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అసలు తో పాటు వడ్డీ కూడా కడుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వపాపాల ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ రెడ్డి,24 వ వార్డు కౌన్సిలర్ కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి,1వ వార్డు కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్,20వ వార్డు కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు, చెవుల హరిశంకర్, ఓలియంటి సుజాత కిషన్ గౌడ్, దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి, పసుల రాజేందర్,వడ్డేపల్లి విద్య విజేందర్ రెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి, సిద్ధంకి కృష్ణారెడ్డి, మోతే మణెమ్మ రామలింగం, జైపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శంకరయ్య గౌడ్, అజీర బేగం, ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘం (పిఎసిఎస్) చైర్మన్ చామ కృష్ణారెడ్డి, గడ్డి అన్నారంవ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం చేసి రవిసింగ్..



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కంట్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం విధుల నుండి తొలగించారు. డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం వివరించారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించారు. డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కెపిహెచ్బి నూతన కార్యవర్గం ఎన్నిక...

**- కెపిహెచ్బి నూతన కార్యదర్శిగా ఆకాష్ ఎన్నిక...**




**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్ పల్లి జిల్లా కెపిహెచ్బి నగర కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ ఆత్మకూరి శ్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1949 జులై 9న కేవలం ఐదు మంది విద్యార్థులతో ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా విద్యార్థుల సమస్యల కోసం పనిచేస్తూ విద్యార్థుల్ని జాతీయవాదులుగా తయారు చేస్తూ గత 75 సంవత్సరాలుగా కళాశాల క్యాంపస్ ఆధారం చేసుకొని పని చేస్తుందని చెప్పుకొచ్చారు. కెపిహెచ్బి నూతన కార్యదర్శిగా ఆకాష్, నగర సంయుక్త కార్యదర్శులుగా చరణ్, జస్వంత్, లిఖిత ను ఎన్నుకున్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



**సంగారెడ్డి ,డిసెంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడ ప్రాధికార సమస్త వారి ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్ - 2024 పేరుతో క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు గ్రామపంచాయతీ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారులు ఈ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. www. cm cup 2024.telangana.gov.in ఈ యొక్క ఆన్లైన్ రిజిస్ట్రేషన్ 07/12/2024 లోపు చేసుకోగలరు. గ్రామపంచాయతీ స్థాయి క్రీడ పోటీలు ఈనెల డిసెంబర్ 7వ తేదీ, ఎన్నో తేదీలలో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగా, క్రీడలలో పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి గ్రామపంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో మెరిట్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేస్తారు. మండల మున్సిపాలిటీ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు తేదీ: డిసెంబర్ 16 నుండి 21 డిసెంబర్ 24 వరకు (6) రోజులు సంగారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా క్రీడలు పోటీలు 10 విభాగాలలో అనగా అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, కబడ్డీ, కోకో,వాలీబాల్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, హాకీ, బాక్సింగ్,స్విమ్మింగ్, వ్రేస్లింగ్, యోగ, చెస్, బేస్ బాల్, జూడో ఫుష్, కిక్, బాక్సింగ్ , సైక్లింగ్, పార స్పోర్ట్స్ పోటీలు అంగడిలో నిర్వహించబడును. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్ తో పాటు పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుంది జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను డిసెంబర్ 27-2024 నుండి 02 జనవరి 2025 (07 రోజులు) వరకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు పంపడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో టీమ్ గేమ్ లో గెలుపొందిన మొదటి విడతకు లక్ష రూపాయలు రెండవ విడతకు 75 వేల రూపాయలు మూడవ విడుదలకు 50వేల రూపాయలు నగదు అందజేస్తారు. అలాగే వ్యక్తిగత క్రీడాంశంలో మొదటి విజేతకు 20వేల రూపాయలు రెండో విడతకు 15 వేల రూపాయలు మూడో విడతకు 10 వేల రూపాయలు నగదు రూపంలో సీఎం కప్ 20 24 తో పాటుగా అందజేస్తారు. ఆసక్తి గల యువ క్రీడాకారులు సంబంధిత క్రీడలలో పాల్గొని గ్రామపంచాయతీ, మండల స్థాయి జిల్లాస్థాయిలో పాల్గొనే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రము లేదా 10 వ తరగతి మెమో, ఆధార్ కార్డును తప్పనిసరిగా వెబ్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలి.

# రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహణ

**సంగారెడ్డి , డిసెంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డిసెంబర్ 5 జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం వివిధ ప్రాంతాల్లో పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కి కేక్ కోయించి సంబరాలు నిర్వహించారు జోగిపేటలో హనుమాన్ చౌరస్తా వద్ద గజమాలతో మంత్రి దామోదర్ రాజనర్సింహను మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల సత్యనారాయణ, శివశంకర్ తదితరులు సత్కరించి కేకు కట్ చేయించారు . ఉదయం సంగారెడ్డి నుండి బయలుదేరగానే శివంపేట గ్రామం వద్ద విద్యార్థులు గ్రామ నాయకులు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినం సందర్భంగా సన్మానించి కేక్ కోయించి పంపిణీ చేశారు. అనంతరం పుల్కల్ మండలం పరిధిలోని తాడదన్ పల్లి గ్రామ శివారులో, చౌటకూర్ మండల కేంద్రం వద్ద మంచిది కేక్ గురించి జన్మదిన సంబరాలు నిర్వహించారు. అందోల్ గ్రామ పరిధిలోని గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలు మంత్రి



దామోదర్ రాజన్న సన్మానించి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల అధ్యాపకులు సిబ్బంది పలు మండలాల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం సంఘ అధ్యక్షులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సవాలుగా వాతావరణంలో మార్పులు ఐఎఫ్సీ ఇండియా కంట్రీ హెడ్ వెండీ వెర్నర్

- ‘సుస్థిర భవిష్యత్తు: నెట్ జీరో డైలాగ్’ సదస్సు ప్రారంభం
- ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో..

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

వాతావరణంలో మార్పులు ప్రపంచానికి సవాలుగా మారాయని ఐఎఫ్సీ ఇండియా కంట్రీ హెడ్ వెండీ వెర్నర్ తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ‘సస్టైనబుల్ ఫ్యూచర్: ది నెట్ జీరో డైలాగ్’ అనే అంశంపై నిర్వహించిన సదస్సును హెూటల్ అవాసాలో ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫిన్లాండ్ గౌరవ కాన్సుల్ జనరల్ ఎరిక్ ఆఫ్ హాల్స్ట్రామ్, సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెండీ వెర్నర్ మాట్లాడుతూ ఈ మార్పులు మన జీవితాలపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.మన ఆర్థిక వ్యవస్థ, వ్యక్తిగత వ్యాపారాలు, సమాజం, మన గ్రహ భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. గతంలో స్థిరత్వం, లాభదాయకత పరస్పర విరుద్ధంగా భావించేవారన్నారు. వ్యాపారులు లాభాలపై మాత్రమే దృష్టి పెట్టేవారని తెలిపారు.సామాజిక ప్రభావాన్ని పట్టించుకునే వారు కాదన్నారు.కానీ ఈ రోజుల్లో ఈ రెండు లక్ష్యాలు కలిసి నడవాల్సి ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు గ్రూపులో భాగంగా ఒక అంతర్జాతీయ పెట్టుబడిదారుడిగా పర్యావరణం,సామాజిక పాలనా రంగంలో స్థిరత్వాన్ని మనం ఏదైనా ఆర్థిక స్థిరత్వంలో ప్రధాన భాగంగా చూస్తామన్నారు. స్థిరత్వం తప్పనిసరి లక్ష్యంగా మారిందన్నారు. ముఖ్యంగా యువత పర్యావరణం, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇచ్చే బ్రాండ్లు, ఉత్పత్తులను ఎక్కువగా ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు కూడా కఠినమైన ప్రమాణాలను అమలు చేస్తూ ముందుకు వస్తున్నాయని తెలిపారు.భారతదేశం కూడా ఈ నియంత్రణలో ముందంజలో ఉందన్నారు. నియమాలు,అవసరాలు, వాతావరణ సవాళ్ళ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుండా వ్యాపారులు తమ ఆపరేషనల్ రిస్క్‌లను సరైన విధంగా అర్థం చేసుకోలేరన్నారు. వ్యాపారులు రిస్క్ మేనేజ్‌మెంట్, అవకాశాలను తమ వ్యూహాల్లో భాగంగా




Chief Guest Ms Wendy Werner (2nd from right), India Country Head, IFC - International Finance Corporation (World Bank Group): flanked by (L-R) Mr V V Rama Raju, Co-Chairman, FICCI Telangana State Council: Mr Maurya Pydah, Group Chief

స్థిరత్వాన్ని చేర్చుకోవాలన్నారు. అన్ని వనరులను తిరిగి ఉపయోగించే సర్క్యులర్ ఎకానమీ మోడళ్లు కీలకమన్నారు. వనరులను పునర్వినియోగం చేసుకోక పోతే, భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు కారణం అవుతుందన్నారు. ఈ సమావేశంలో ప్యానల్ చర్చలు, ప్రాక్టికల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ‘షేపింగ్ ది సస్టెయినబుల్ ఎనర్జీ ఫ్యూచర్ - ఇన్నోవేటివ్ టెక్నాలజీస్’ అనే ప్యానల్ చర్చలో నిపుణులు మాట్లాడారు. ‘కార్పొరేట్ సస్టెయినబిలిటీ - నెట్-జీరో ఉద్గారాలను సాధించడానికి వ్యూహాలు’ అనే చర్చలో కార్పొరేట్ నాయకులు తమ కేసు అధ్యయనాలను,వ్యాపార మోడళ్లలో సస్టెయిన బిలిటీని సమగ్రమైనదిగా సమర్పించారు. ‘డెకార్బనైజేషన్, గ్రీన్ ఫైనాన్స్ ఇండ్ బిల్డింగ్స్’అనే మరో ప్యానల్ చర్చలో పర్యావరణ హిత ఆర్థిక పద్ధతులు, గ్రీన్ బాండ్స్,కార్బన్ క్రెడిట్స్ వంటి వాటిని ఉపయోగించి తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థలను ప్రేరేపించడంపై చర్చ జరిగింది.ఈవై ఇండియా క్లైమేట్ చేంజ్, సస్టెయినబిలిటీ సర్వీసెస్ లీడర్ చైతన్య కలియా వర్క్‌షాప్ లో తయారీ రంగంలో డెకార్బనైజేషన్ సాధించడంపై శిక్షణ ఇచ్చారు. గ్రీన్‌కో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మౌర్య పైడా పాల్గొన్నారు.

# గుల్ మోహర్ కాలనీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లోని సెంటినరి కన్వెన్షన్ సెంటర్ ఆడిటోరియం లో జరిగిన 11 వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ అసోసియేషన్ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయి అవార్డ్ వచ్చిన శుభసందర్భంగా గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను శాలవతో సత్కరించి సన్మానించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఏ పి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ కాలనీ కి జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలాసంతోషకరమైన విషయం అభినదించదగ్గ విషయం అని,గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం గొప్ప విషయం అని,పార్క్ ను జాతీయ స్థాయిలో గుర్తింపు కు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను, కాలనీ వాసులు ప్రత్యేక అభినందిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీ అసోసియేషన్ కాలనీ వాసుల అందరి సమిష్టి కృషి తో అవార్డు వచ్చింది అని,ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారు అని ఎమ్మెల్యే గాంధీ గారు కొనియాడారు.పార్క్ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో పల్లెటూరి వాతావరణం తో అన్ని రకాల పక్షులతో అలరిస్తు ప్రజలందరి కి ఆహ్లాదం పంచుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రెసిడెంట్ షేక్ ఖాసీం,జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు మోహన్ రావు, ప్రభాకర్ చారి,జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,మెంబర్ విల్సన్, సత్యనారాయణ, కిరణ్, వెంకట్ రెడ్డి,నరేష్, కృష్ణం చారి జాయింట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత...

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ దీనబందు కాలనీ లో నివాసం వుండే బేగరి సరోజ(53), శివనగర్ లో నివాసం ఉండే తమ్మలి శ్రీనివాస్ (48) అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్ పల్లి లోని సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయగా సీఎం సహాయనిధి ద్వారా బేగరి సరోజకు రూ.60 వేలు, తమ్మలి శ్రీనివాస్ కు రూ. 45 వేలు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కులను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సరోజ భర్త బేగరి దశరథ్, శ్రీనివాస్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తులూరి అశోక్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్,శంకర్ రావు, పరుశురాం, అరుణ్, రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు వకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువకులు రాజకీయ రంగంలో రాణించాలి

-యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన వారిని సత్కరించిన శేరి సతీష్ రెడ్డి....



**కూకట్ పల్లి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కూకట్ పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి సలీం గెలుపొందారు. మేడ్చల్ జిల్లా ఎన్నికల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా, మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, 115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలాపై విరిగిపడిన ఫెన్సింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ, అక్షయ కాలనీ అనుసంధానంగా ఉన్న బ్రిడ్జిపై ఉన్న ఫెన్సింగ్ ఆకస్మాత్తుగా పడిపోవడంతో స్థానికులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే కార్పొరేటర్, డిఈ శంకర్, ఏఈ రంజిత్ తో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు అధికారులతో చర్చించాక అధికారులు కెమికల్ వల్ల స్టీల్ రస్ట్ వచ్చి పాడైపోయినందున ఫెన్సింగ్ పడిపోవడం జరిగిందని, వెంటనే నూతన అంచనాలు తయారు చేసి అతి త్వరలో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, శశి, కన్నయ్య, సలావుద్దీన్, బసవరాజ్, శేఖర్, సాయినాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీలపై పోరాటం కొనసాగిస్తాం

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ హామీలు అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.గురువారం కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలకు నిరసనగా సిద్దిపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి,విద్యాసాగర్ లతో కలిసి మాట్లాడారు.ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజల బతుకు పెనమ్మిది నుండి పోయిలో పడ్డ చందంగా మారిందన్నారు.రేవంత్ రెడ్డి,కేసిఆర్ ఇద్దరూ ఒకే రకమైన పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటే అన్నారు.అవినీతి చేసిన నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ దేశానికి పట్టిన దరిద్రం అని కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడతారని మోహన్ రెడ్డి అన్నారు.బిజెపి నాయకులు విభీషన్ రెడ్డి, కోడూరి నరేష్,బైరి శంకర్,ఉమా సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టైకాన్ కేరళ కార్యక్రమంలో కేటీఆర్ తో కలిసి పాల్గొన్న రవీందర్ యాదవ్

-టైకాన్ కేరళ సంస్థలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):

టైకాన్ కేరళ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నేత రవీందర్ యాదవ్ హాజరయ్యారు. టైకాన్ కేరళలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్ గురువారం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేరళలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసే వెళ్లారు. కాగా ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక సూచనలు చేశారు. పేదల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. టైకాన్ కేరళ సంస్థ నిర్వహిస్తున్న మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ కార్యక్రమంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. భారాస పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కేటీఆర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నారని, అదే భారాస పాలనలో జరిగిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. అధికారం లో ఉన్నా లేకున్నా.. సామాన్య ప్రజల కోసం, అభివృద్ధి, సంక్షేమంపై నిరంతరం సూచనలు చేస్తూ కేటీఆర్ ముందుంటారన్నారు. తెలంగాణలోనూ భారాస అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



కేటీఆర్ మున్సిపల్, ఐటీ శాఖ మంత్రిగా హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రజలు కాంగ్రెస్, భారాస పాలనను పోల్చి చూసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా భారాసదే విజయం అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరిగేలా చూస్తా : తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ జి వెన్నెల గద్దర్.

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి )

పదేండ్ల పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను మోసం చేసింది : దరువు అంజన్న. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని భావిస్తున్నాం : అనుమోజు వెంకన్న గద్దర్ వారసత్వానికి పదవి దక్కడం హర్షనీయం: కిరణ్ ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారధి ఛైర్మన్గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు, రవీంద్ర భారతి వేదికగా ఛైర్మన్ వెన్నెలక్కను తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని, 2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అప్రజాస్వామ్యంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని భావోద్వేగంతో అన్నారు,దొర పరిపాలనను అంతం చేయడమే ధ్యేయంగా కళాకారులు పల్లె పల్లె తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో ప్రధాన పాత్ర పోషించారని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కడానికి ఎంతో దోహదం చేశారని కళాకారులను అభినందించారు, తెలంగాణ సంస్కృతిక సారధిలో ఉద్యోగం చేస్తున్నటువంటి 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని వారిని దుయ్యబట్టారు, గతంలో ఛైర్మన్గా వ్యవహరించిన వారు కళాకారులపై కక్ష సాధింపు చర్యగా ఒక జిల్లా కళాకారులను వేరే జిల్లాలో పని చేయిస్తూ వారిని చిత్రహింసలకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంతన్న ప్రజా ప్రభుత్వం తప్పక కళాకారులకు న్యాయం చేస్తుందని ఉద్యోగాలు వచ్చేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కళాకారుల సంఘం




రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు, సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు ఆటపాటలతో రవీంద్ర భారతిని ఉర్రూతలుగించారు. తరువాత కళాకారులు అందరు కలిసి వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి ఛైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు, ప్రభుత్వంతో మాట్లాడి మీ సాధక బాధకాలు వారికి వివరించి తప్పక మీకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు,పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సంస్కృతికి వన్నెతెచ్చేలా చేస్తానని ఆమె శపథం చేశారు.

## ఎన్నికల్లో గెలిచినా వారికి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సన్మానం

సిద్దిపేట ప్రజాజ్యోతి :



కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల లో గెలిచినా నాయకులకు ఘనంగా సన్మానం చేశారు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీ లో యువత ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ పటిష్టం చేయాలనీ ఉద్దేశం తో కాంగ్రెస్ పార్టీ లొ యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించడం యువత ను ప్రోత్సహించడం కోసం యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రాష్ట్రం లొ యువత అంత కాంగ్రెస్ పార్టీ వైపు ఉందని ఈ యువజన ఎన్నికల లొ నిరుపుతాం అయిందని రేవంత్ అన్న ప్రభుత్వం నిరుద్యోగులకు విద్యార్థుల కు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్రఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి మైనారిటీ నాయకులు కాలీముద్దీన్ డీసీసీ అధికార ప్రతి నిది బుచ్చి రెడ్డి, గోపి కృష్ణ మహిళా జిల్లా అధ్యక్షులు ముద్దం లక్ష్మి కౌన్సిలర్ రియాజుద్దీన్, జిల్లాకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంద పాండు, చెంది శ్రీనివాస్, అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి రషద్ వనజ రజని తదితరులు పాల్గొని గెలిచినా అభ్యర్థులు వాహబ్,వంశీ, అరబోలు రాజీ రెడ్డి,అనిల్,కర్ణాకర్,జూనైడ్,అజ్జు యాదవ్,బొమ్మల ప్రవీణ్,పవన్,లను సన్మానం చేశారు.

# విద్యా వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి





-ఆందోల్ లో 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలల నిర్మాణానికి శంకుస్థాపన
-విద్యార్థుల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు
-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి దామోదర్ దంపతులు

సంగారెడ్డి, డిసెంబర్ 05, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

అందోల్ నియోజకవర్గం విద్యా వైద్య రంగాలలో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం అందోల్ లో నూతనంగా మంజూరైన నర్సింగ్ కళాశాల, 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు ప్రతి విద్యార్థి సంస్కారం, అలవర్చు కోవాలన్నారు, ధర్మం తప్పకుండా ఉండాలన్నారు. మన ధర్మమే మనల్ని కాపాడుతుంది అన్నారు. విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉండాలి విద్యార్థులకు సూచించారు.సంస్కారవంతం అయిన విద్య వల్ల విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారుతారన్నారు. సమాజం పట్ల సేవాభావంతో ఉండాలన్నారు. నిర్దిష్ట లక్ష్యాన్ని విద్యార్థులు ఎంపిక చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని విద్య వైద్య పరంగా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయడం, అందోల్ లో నర్సింగ్ కళాశాల 150 పడకల ఆసుపత్రి ఏర్పాటు లాంటి అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ప్రాంతం విద్యా వైద్య పరంగా ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఇక్కడ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి తెలిపారు. అనంతరం విద్యార్థుల తో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకొని మంత్రి దంపతులు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మానయ్య, ఆర్డీవో పాండు, డీఎస్పీ సత్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, తాసిల్దార్ విష్ణు సాగర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డిటి మధుకర్ రెడ్డి , కళాశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డులలో నాణ్యతలేని డ్రైనేజీల నిర్మాణాలు

సిద్దిపేట(దుబ్బాక) ప్రజాజ్యోతి :



మున్సిపల్ పరిధిలోని 15,18 వ వార్డులలో కొత్తగా డ్రైనేజీల నిర్మాణం చేస్తున్నారని 15వ వార్డులో డ్రైనేజీ పైన స్లాబు పనులలో కనీసం నాణ్యత, ప్రమాణాలు లేవు అన్నారు.అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 15,18 వార్డులలో నాసిరకం పనులు చేస్తున్నారని విమర్శించారు. 15వ వార్డులో డ్రైనేజీ పై స్లాబు వేసి నెల రోజులు కూడ పూర్తికాకముందే సిమెంట్ పూర్తిగా తొలగిపోయి సంపూర్ణంగా కంకర తేలిన పరిస్థితి ఉందని ఇది పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నారని లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. డ్రైనేజీ సైడ్ వాళ్లలో కూడా ఇసుకకు బదులు డస్ట్ పొడి వేసి నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ల పైన మున్సిపల్ అధికారులు, చైర్మన్ కనీస పరిశీలన కూడా చేయకుండా కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో అంతట కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శించారు. నాణ్యత ప్రమాణాలు లేనటువంటి పనులను అధికారులు వెంటనే పరిశీలన చేసి కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని పనుల నాణ్యత పైన అధికారులకు, పాలకవర్గానికి తగినంత దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు.ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు రాజు, మల్లేశం ,లక్ష్మీనరసయ్య, పరుశరాములు ,మహేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిక్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంకాపురం రాముడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 05:

అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో నూతన యూనిక్ స్పోర్ట్స్ షాప్ ప్రారంభోత్సవానికి జడి దొడ్డి గ్రామానికి చెందిన అశోక్ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజా మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.తదుపరి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ధర్మసమాజ్ పార్టీ జిల్లా మొదటి మహాసభను విజయవంతం చేయండి

సిద్దిపేట(దుబ్బాక) ప్రజాజ్యోతి :



ఈనెల15 వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మొదటి (ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు కోరారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద ఉన్న 93% బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల తరఫున ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు.తెలంగాణ గడ్డమీద మూడు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఆయా పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ లను జెడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ ఎమ్మెల్యే,ఎంపీ మెజార్టీ స్థానాలలో అగ్రకులాలు మాత్రమే అనుభవిస్తున్నారు. పేదలందరినీ ఏకం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు.అలాగే ఇప్పుడు వచ్చే స్థానిక ఎన్నికలలో కూడా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పోటీలో ఉంటామని అన్నారు. అలాగే జనవరి 5 నుండి 2028 ఏప్రిల్ 14 వరకు దాదాపు గా మూడున్నర సంవత్సరాల కాలం పాటు మాభూమి పాదయాత్ర ప్రజా సమస్యల కోసం మరియు రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ యాత్ర జరుగుతుందని అన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట డిసెంబర్05 (ప్రజా జ్యోతి ):



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి లను అరెస్ట్ చేయడంపై ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, గుంతకండ్ల జగదీష్ రెడ్డి,ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి జనార్ధర్ రెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, పల్లె రవికుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, గోసుల శ్రీనివాస్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు.. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు

## అనాథ పిల్లలకు గొల్ల కురుమ సంఘం చేయూత



కల్వకుర్తి డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ నార్లకట్ల శేఖర్ యాదవ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించాడు. అతని భార్య కూడా మూడు సంవత్సరాల క్రితం మరణించడం తో వారి పిల్లలు అనాథలైయ్యారు. విషయం తెలుసు కున్న గొల్ల కురుమ సంఘం నాయకులు నార్లకట్ల శేఖర్ పిల్లలకు ధైర్యం చెప్పి సంఘం తరుపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు 50,000/- వేల రూపాయల చెక్కుతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు తిరుపతయ్య, కృష్ణయ్య, పర్వతాలు, మల్లేష్, రుక్కయ్య రమేష్, సంతు, సత్యం, కొండల్ తదితరులు ఉన్నారు.

## లెక్చరర్ ఉద్యోగం సాధించిన స్కూల్ అసిస్టెంట్



కల్వకుర్తి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):

మండలంలోని లింగసాని పల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ ఇటీవల టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ తెలుగు విభాగంలో ఉద్యోగం సాధించాడు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ ప్రసాద్ ఆధ్వర్యంలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన మహేష్ ను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మట్ట భరత్ గౌడ్

కల్వకుర్తి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)



వెల్దండ మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన మట్ట భరత్ గౌడ్ ఎన్నికయ్యారు. సందర్భంగా ఇటీవలే యూత్ కాంగ్రెస్ కు ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో మట్ట భరత్ గౌడు కు 486ఓట్లు రాగ, రాత్లావత్ మహేష్ కు 60 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ఏకుల పరమేశ్ కు 26 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా మహేష్, కార్యదర్శిగా ఏ కుల పరమేష్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు మాకుఈ అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

# స్వయంభూ శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేకం, ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ట హోమాలు

గద్వాల డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి ప్రతినిధి):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేకం, ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి చేతులమీదుగా మహా కుంభాభిషేకం ప్రతిష్టలు నిర్వహించారు. శ్రీ సీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ ,భీమా మధ్వా చార్యుల, ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరిగాయి. అనంతరం స్వామీజీ శ్రీ మూల రాముల సంస్థాన పూజ నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు భీమసేన చారి, రమేషా చారి, మధు సూదనా చారి, రామాచారి, సోన్ని, వాసుదేవా చారి,ప్రద్యుమ్న, అజిత్, ప్రదీప్, ప్రసన్న, నరేష్, ప్రాణేష్,రవి ఆధ్వర్యంలో హెూమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్రదాస్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రాజు, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఈవో పురంధర్, పట్వారి అరవిందరావు, గట్టు తిమ్మప్ప, నందినీ ప్రకాష్ రావు, ప్రభాకర్,గడ్డం కృష్ణారెడ్డి, సీతారామరెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ సి ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం వేడుక

కల్వకుర్తి,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):



కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఘనంగా ఆర్ సి ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,తో పాటు టిపిసిసి సభ్యులు మైసగండి శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, ఆర్సి కన్వెన్షన్ హాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అవకాశాలను అందిపుచ్చుకొని స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. అంతకంటే ముందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిథులకు ఆర్సీ కన్వెన్షన్ యజమాని రామచంద్రయ్యలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, ఆమనగల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్, మాజీ ఎంపీపీ రఘురాం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్, కృష్ణ, నరసింహ, యాదగిరి, వెల్జాల్, మాజీ ఉప సర్పంచ్ అజిత్, లోకం శేఖర్, నరసింహ, యాదయ్య,రవీందర్, వెంకటయ్య, సురేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి**

**-నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్05:



ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఉదయం వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ నిర్వహించారు. వారికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ అన్ని నీట్ గా క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్ర శేఖర్,ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి**
**-రేవంత్ రెడ్డి సర్కార్ పై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి నాయకులు**

**కల్వకుర్తి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

6 గ్యారంటీల అమల్లో చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి అన్నారు.గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే.. ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటోంది. వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేశాం. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలి. నరేంద్ర మోదీ పదేళ్ల పాలనపై చర్చించాలని రేవంత్ రెడ్డి అంటున్నరు. ఈ విషయంపై ఎక్కడైనా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తాం.కాంగ్రెస్ హామీలు-వైఫల్యాలపై ఇవాల్టి నుంచి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఛార్జ్ షీట్ విడుదల చేస్తామన్నారుప్రజాక్షేత్రంలో రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతాం. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మూటగట్టుకున్న పాపాలను.. కాంగ్రెస్ సర్కారు కేవలం ఒక్క ఏడాదిలోనే మూట




కట్టుకున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన గడిచినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని అసమర్ధ ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లిస్తోంది. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం వంద రోజుల్లో6 గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు వివరిస్తామన్నారు ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ ,మాజీ జడ్పీటీసీ కండె హరి ప్రసాద్, తాలూకా లోని ముఖ్యమైన నాయకులు గోరటి నరసింహ, బండల రామచంద్రారెడ్డి, దండు శ్రీనివాసులు, పెద్దయ్య యాదవ్, బోడ నరసింహ, సురేందర్ గౌడ్, శ్రీకాంత్ సింగ్, మన్య నాయక్, బాలస్వామి, అమన్ గల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం నవాబుపేట మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా హరలింగం, వైస్ చైర్మన్ గా తుల్సిరామ్ నాయక్ లతో పాటు మరో 14 మంది డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారు తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలకే సరిపోయిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మంది రైతులకు మొత్తంగా 250 కోట్ల వరకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. కొల్లూరును మండలం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరానని,తప్పకుండా రాబోయే



రోజుల్లో కొల్లూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు జడ్చర్ల నియోజక వర్గంలో రోడ్ల కోసం 153 కోట్ల నిధులను తీసుకొచ్చానని ఎమ్మెల్యే వెల్లడించారు. నవాబ్ పేట మండల కేంద్రంలో 6 ఎకరాల భూమిని కేటాయిస్తే మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారావు, ఖాజా మహేఖ్, ఎన్ పి వెంకటేష్, దుశ్యంత్ రెడ్డి,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు.గురువారం తెలకపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి,చిన్న ముద్దనూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి ప్రార్ధనలో పాల్గొన్నారు.అనంతరం నాగనూల్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనకి చేసి డార్మటరీ,స్టోర్ రూమ్,కిచెన్, ప్లే గ్రౌండ్, పరిసరాలను,స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం,గుడ్లు,ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.స్టోర్ రూమ్ లో సరుకులు వాటిని



కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపరచాలని కల్తీ నాసికరకమైన బియ్యం ఇదర పదార్థాలు కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు ప్రధాన ఇవ్వాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థులు తమకేమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని రానున్న ఇంటర్మీడియట్ పదోతరగతి 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డి ఈ ఓ విద్యార్థులకు సూచించారు.

## అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి...

**-ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శశికుమార్ గౌడ్...**



**కల్వకుర్తి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):**

నాగర్ కర్నూల్ జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శశికుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బడావత్ సంతోష్ నాయక్ ను ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శశికుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల లో జరుగుతున్న అవకతవకలపై కలెక్టర్ కు వివరించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాదగోని నాగార్జునగౌడ్, సత్యం తదితరులు ఉన్నారు...

# పిడుగుపాటుకు గేదె మృతి

**-ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్05:**

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు గ్రామ శివారులోని రైతు వెంకటయ్య పొలం దగ్గర పిడుగుపడి గేదె మృతి చెందింది.గేదె విలువ 60 నుంచి 70 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు.గేదెలు సాకు కొన్ని కుటుంబం పోషించేవాడు కావున ప్రభుత్వ స్పందించి రైతును ఆదుకోవాలని గ్రామ రైతులు కోరారు. గేదె చనిపోవడంతో రైతు దుఃఖంతో ఆవేదన చెందాడు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తులు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్05:**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ సునీత ప్రకటనలో తెలిపారు. నారాయణపేట కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో ఫిజిక్స్, మాథ్స్, ఇంగ్లీషు బోధించేందుకు బీఈడీ,సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చ్ వరకు అతిధి ఆధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాల దరఖాస్తులు అందించాలని... పూర్తి వివరాలకై సెల్ నెంబర్ 944 12800 32కు సంప్రదించాలని కోరారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్,డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని వినోబా నగర్ కాలనీ ఎర్రగడ్డ లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఈనెల 6 శుక్రవారం మరియు 7వ తేది శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జి వి సుబ్బారావు, ప్రధానార్చకులు నర్స వెంకటేశ్వర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, 8 గంటలకు స్వామివారికి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, 10 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లక్ష్మీ గణపతి హెూమాలు, 12:30 లకు స్వామి వారికి మంగళ స్నానాలు మహా పూర్ణాహుతి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాల వితరణ, సాయంత్రం పుష్పాలంకరణ సేవ, మహా మంగళహారతి ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు భక్తులు 9505403907 లో సంప్రదించాలన్నారు.

## విజయవంతంగా వట్టెం ప్రాజెక్టు పంపుల డ్రైరన్

-నీటి పారుదల శాఖ సలహాదారు పెంటా రెడ్డి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కుమ్మెర వెంకటాద్రి రిజర్వాయర్ పం పులను నీటి విడుదలకు సిద్ధం చేసినట్లు ప్రభుత్వ నీటిపారుదల శాఖ ముఖ్య సలహాదారుడు పెంటారెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ మండలం కుమ్మెరలోని ప్రాజెక్టు వద్ద డ్రై రన్ నిర్వహించడం జరిగిందని,వర్షాకాలంలో ముంపుకు గురైన పంపులను శుద్ధి చేసి పంపింగ్ కోసం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు( నేల/భూమి) అవగాహన సదస్సు

-వ్యవసాయ అధికారి ఏవో స్వప్న జాదవ్

కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 5



ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడిపల్లి రైతు వేదిక లో(నేల/భూమి) ప్రాముఖ్యత ను గురించి వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ అవగాహన కల్పించారు గురువారం రోజున రైతు వేదికలో రైతులకు (నేల/భూమి) పరీక్ష యొక్క ఆవశ్యకత మరియు వరి దుబ్బులను కాల్చడం వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించడం జరిగింది , ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ సాహితి, ఏ టీ ఎం కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చొరవతో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విడుదల

-సిఐటియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ మునిసిపాలిటీలో పని చేస్తున్న 120 మంది సిబ్బందికి గత మూడు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం వేతనాలు పెంచడం జరిగింది ఆ వేతనాలకు పెంచిన సందర్భంగా వారికి రావలసిన ఏరియాస్ చెల్లించకుండా అధికారులు డబ్బులు లేవనే సాకుతో,బడ్జెట్ లేదని సాకుతో కార్మికులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ వారికి ఏరియర్స్ చెల్లించకుండా ఇబ్బందికి గురి చేశారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు.నవంబర్ నెలలో ఏరియర్స్ చెల్లించాలని నిరవధిక సమ్మెకు పూనుకుంటే ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి చొరవతో కార్మికులకు రావాల్సిన 35 లక్షల ఏరియర్స్ కార్మికులకు అందాయని, ఈ నిధుల కోసం ఎంతో ప్రయత్నం చేసిన



ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి గురువారం క్యాంపు కార్యాలయంలో కార్మికులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొదిలే రామయ్య, శేఖర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడి పాశువులలో ఉత్పాదకత పెంచాలి

-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ దేవ సహాయం

కల్వకుర్తి, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి) :

పాడి పశువులలో ఉత్పాదకత పెరుగుతే పాడి రైతులకు లాభం చేకూరుతుందని అదనపు కలెక్టర్ శ్రీ దేవ సహాయం అన్నారు.పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం,పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య - పశు సంవర్ధక శాఖ, విజయ డెయిరీల ఆధ్వర్యంలో గురువారం ఊరుకొండ మండలంలోని ఇప్పపహాడ్, జకినాలపల్లి, గుండగుంటపల్లి, బొమ్మరాశిపల్లి గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ శిబిరాల కు విచ్చేసి రైతులను ఉద్దేశించి శ్రీ దేవ సహాయం ,అదనపు కలెక్టర్ స్థానికసంస్థలు మాట్లాడుతూ ఈ శిబిరాల్లో ఎదకు రాని పశువులకు, చూడి నిలవని పశువులకు,గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు,దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశువులకు, శస్త్ర చికిత్సలు అవసరమైన పశువులకు నిపుణులైన వైద్యులు చేస్తారని తెలిపారు. నాగర్ కర్నూలు పాడి పశువుల పెంపకం ,గొర్రెల పెంపకంలో అగ్ర స్థానంలో ఉందని తెలిపారు. రైతులకు సరైన మెలకువలు , యాజమాన్య పద్ధతులులలో శిక్షణ ఇచ్చినట్లయితే పశువుల ఉత్పాదకత పెంచవచ్చున్నారు. ప్రభుత్వ పథకాలయిన మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా పశుగ్రాసాల సాగు, పశువుల షెడ్లు ,గొర్రెల షెడ్లు నిర్మించుకునే అవకాశం ఉందని,అవసరమైన వాళ్ళు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించాలన్నారు. పశువులకు,గొర్రెలకు అవసరమైన అన్ని టీకాలు పశువైద్య శాలలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ జిల్లాలో



జరుగున్న పశువైద్య శిబిరాలకు సంబంధించి రాబోయే రోజులలో తీసుకోవలసిన చర్యలపై ఒక నివేదిక ఇవ్వవలసినదిగా యూనివర్సిటీ అధికారులను ఆదేశించారు.జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా జీవీ రమేష్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలకు రైతుల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ప్రతిరోజూ గ్రామాలలో చికిత్సలతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాలలో 356 పశువులకు గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స అందించామన్నారు. 96 పశువులకు ఇతర అనారోగ్య సమస్యలకు శస్త్ర చికిత్స నిర్వహించి, రక్త, పేడ పరీక్షలు నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జీ డా వెంకట రమణ, డా కే సి ఎస్ రెడ్డి, విజయ డైరీ డిడి ధనరాజ్, డా పద్మజ,డా సురేఖ, డా లక్ష్మీ, డా రాజేష్, నాగరాజ్, శివ, సంతోష్, ప్రవీణ్, పల్లివి,సుష్మా, ఆశోక్ పశు వైద్య కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు, విజయ డెయిరీ అధ్యక్షులు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మృతిక (నేల/భూమి) దినోత్సవం

జహీరాబాద్, డిసెంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల కేంద్రంలోని సిద్దాపూర్ రైతు వేదికలో ప్రపంచ మృతిక (నేల / భూమి) దినోత్సవం కార్యక్రమము చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి వెంకటేష్ మాట్లాడుతూ నేల యొక్క భూసారాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అని రైతులకి సూచించడం జరిగింది. నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత.నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలి. విపరీత మైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోంది.నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన మండలంలో నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చి రొట్ట ( జీలుగ, జానుము పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది మరియు సారవంత మైన కర్బనా పదార్థాలు కొట్టుకపోకుండా ఉంటుంది అన్నారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను



పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందిరి మీదే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, రైతులు రాంరెడ్డి, భద్రారెడ్డి, మల్లారెడ్డి, నవీన్ పటేల్, సుభాష్ రెడ్డి, సంగమేష్, పాపన్న, బాబూమియ తదితులున్నారు.

# అత్యాధునిక వసతులతో అందోల్ హాస్పిటల్

**-50 బెడ్లతో ఎంసీహెచ్**
**-60 సీట్లతో నర్సింగ్ కాలేజీ**
**-శంకుస్థాపన చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ**

**అందోలు, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

అందోలులో 100 బెడ్ల హాస్పిటల్, 50 బెడ్ల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ సెంటర్, నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేసిన చేసారు. ఈ హాస్పిటల్‌తో అందోల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. జిల్లా హాస్పిటల్ స్థాయిలో అభివృద్ధి చేసి, ఏడాదిలో సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. కొత్త దవాఖానలో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు, ఎక్విప్‌మెంట్స్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యాంటి నాటల్ చెకప్, డెలివరీల కోసం ఇకపై గర్భిణులు సంగారెడ్డి వరకూ వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అందోల్ ఎంసీహెచ్‌లోనే మహిళలు, పిల్లలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామన్నారు. నర్సింగ్ కళాశాల ప్రారంభించిన మంత్రి నర్సింగ్ విద్యను అభ్యసించాలని ఆశిస్తున్న విద్యార్థుల కలను నెరవేరుస్తూ ఆందోల్‌లో నర్సింగ్ కాలేజీని ప్రారంభించారు. 60 బీఎస్సీ నర్సింగ్ సీట్లతో కాలేజీని ప్రారంభిం చామని, ప్రస్తుతం డిగ్రీ కాలేజీలో తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి కాలేజీకి నూతన భవనాన్ని,



నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తా మన్నారు. కాలేజీ, హాస్పిటల్స్‌తో అందోల్ నియోజకవర్గ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతాయన్నారు. ఏడాది కాలంలోనే ఆందోల్ నియోజకవర్గానికి సుమారు రూ.600 కోట్ల నిధులు తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి హామి ఇచ్చారు. తన పుట్టిన రోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తనను ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, జోగిపేట్ మునిసిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, వల్లూరు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి తన వంతు సహకరిస్తానని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పట్టణం లో నగరేశ్వర్ మందిర్ గల్లి నందు కరస్ గుత్తి రోడ్ నుండి కంగ్టి రోడ్డు ను కలిపి ఫార్మేషన్(బైపాస్) రోడ్డుకు మరియు వివిధ అభివృద్ధి 20 లక్షల పనులకు సంబంధించి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని అన్నారు. మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని అన్ని కాలనిలో రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మిస్తాం అని అన్నారు .అనంతరం ఎమ్మెల్యే పలు కాలనీలలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మున్సిపల్ పట్టణంలోని పంచగామ కమాన్ వద్ద ఉన్న మంచినీటి ట్యాంకును పరిశీలించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వివిధ మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్



షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మరియు వివేకానంద, సద్దాం, హన్మండ్లు, రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, కౌన్సిలర్లు, మరియు నారాయణఖేడ్ మండల అధ్యక్షులు తాహేర్, రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్, పండరి రెడ్డి, దత్తు గౌడ్, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు, కట్టాకింది సంజీవ రెడ్డి, శారుఖాన్, యాదుల్, మారుతి రావు, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఉద్దేశంతోనే అక్రమ అరెస్టులు

**-ప్రతిపక్షాలపై కక్షలతో అక్రమ కేసులు**
**-బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాల పార్టీ బెదిరింపులకు భయపడేది లేదు**
**-నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి**

**నారాయణఖేడ్:**

బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాల పార్టీ అని కేసులకు తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు అని దురుద్దేశంతోనే అక్రమ అరెస్టులు కేసులు పెడుతున్నారని, తాటాకు తాటాకు చప్పుళ్లకు బిఆర్ఎస్ పార్టీ భయపడేది లేదని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తట్టుకునే శక్తి మా పార్టీ ఉంది అని తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 6 గ్యారంటీలు అమలు తీరుపై నిలదీస్తారని ఉద్దేశంతోనే అక్రమ అరెస్టు చేసి అరెస్టు చేసి భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిని, మాజీ మంత్రి అని చూడకుండా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి ఈడ్చుకెళ్లడం సరైన పద్ధతి కాదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే



ఉద్యమాల పార్టీ, ఇటువంటి కేసులు ఎన్నో చూశామని, మా పార్టీ కూడా అధికారంలోకి వచ్చినంక మేము కూడా అధికారులకు మిత్తితో సహా వడ్డీ చెల్లిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చినందుకు వారిపై 420 కేసు ఎప్పుడు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, మాజీ వైస్ చర్మన్ పరశురాం, మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెట్కర్, మండల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ రావు, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జన్మదిన వేడుకల్లో డిఎస్పి సత్తయ్య ఓవరాక్షన్

**-ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను తోసేసిన వైనం**
**-జర్నలిస్టులను పట్టించుకోని మంత్రి దామోదర్**

**అందోలు, డిసెంబర్05 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసేందుకు గురువారం మున్సిపల్ పరిధిలోని అందోల్ కు వచ్చిన సందర్భంగా మీడియా కవరేజ్ కోసం వెళ్ళిన అందోల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు నాయకులపై సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ ఓవరాక్షన్ చేస్తూ మీడియా జర్నలిస్టులపై కసబస్సులాడారు. మిగతా పోలీస్ అధికారులు కూడా డీఎస్పీ సత్తయ్యను అనుసరిస్తూ జర్నలిస్టులు అయితే ఏంటని మంత్రి కార్యక్రమ సభ వేదిక ముందు నుంచి పక్కకు వెళ్లాలని హుకుం జారీ చేస్తూ పక్కకు తోసేశారు. డిపిఆర్ఓ కెమెరామెన్ లను కూడా తోయడం పోలీసుల అత్యుత్సాహానికి పరాకాష్ట. దీంతో జర్నలిస్టులు పోలీసుల ఓవరాక్షన్ ను నిరసిస్తూ మంత్రి కార్యక్రమాన్ని బహిష్కరిస్తూ సభ వద్ద నుండి వెళ్లిపోయారు.

# దివ్యాంగుల పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

**-మండల విద్యాధికారి సత్యనారాయణరావు**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**

దివ్యాంగులను సమాజంలో గౌరవించాలని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రావు అన్నారు. గురువారం నాడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా మండలంలోని చిన్న ఘనాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ రావు హాజరైయ్యారు. కార్యక్రమంలో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లాలని వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొంది ంచాలన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి వారికి తగిన సహాయాన్ని అందించేందుకు ఐఆర్పిలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిద్దలక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఏజాజ్ సుల్తానా, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రమీల సిఆర్పి సాయికుమార్, శ్రీనివాస్, ఐఆర్పిలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

*యాలాల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి*

ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని పెర్కంపల్లి తండా, పెర్కంపల్లి, ఎన్నేపల్లి, అగ్గనూర్, మల్రెడ్డిపల్లి, జుంటుపల్లి, పగిడిపల్లి, రేలగడ్డ తండా, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, గిరిజాపూర్, చెన్నారం, అక్కంపల్లి, లక్ష్మీనారాయణపూర్, జక్కేపల్లి, ముకుందాపూర్, హాజీపూర్, కిష్టాపూర్ గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవ సందర్భంగా పర్యటించి శంకుస్థాపనలు ప్రారంభో త్సవాలు చేశారు. ఆయనకు గ్రామ స్తులు, మండల పార్టీ నాయకులు ఘ నంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మహిళల అభివృద్ధి తమ లక్ష్యమని అన్నారు. మీకు ఏమైన సమస్యలు ఉంటే నన్ను సంప్రదించండి మీకు పనులు చేసే బాధ్యత నాది అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటి వరకు ఐదుచేశామని మిగిలినవి అతి తొందరలో అమలు చేయనున్నామన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రైతులందరికి త్వరలోనే రైతు భరోసా వేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ, రైతు భరోసా తొందరలోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వేర్చేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా మన్నారు. మీకు ఎలాంటి పనులు ఉన్న సిఎంతో మాట్లాడి చేపించే భాధ్యత నాదేనని అన్నారు. ఈ కార్యక్రమ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మారె కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సందర్శించిన మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు ..



మెదక్ జిల్లా

కౌడిపల్లి గ్రంథాలయాలను మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి సందర్శించి గ్రంథాలయాల్లో పలు రకాల సమస్యలను ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో పలు రకాల కాంపిటీషన్ ఎగ్జామ్స్, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు జిల్లాలో అన్ని గ్రంథాలయాల్లో ఉండే విధంగా చూసుకుంటామని ఆమె అన్నారు. జిల్లాలోని ఏ గ్రంథాలయంలోలైన ఏ సమస్యనైనా ఉంటే నా దృష్టికి తెస్తే ఆ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా లైబ్రేరీ కార్యదర్శి వంశీకృష్ణ, లైబ్రేరియన్లు నరేందర్ రెడ్డి, శంకర్, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దయాకర్ ఎన్నిక

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి



రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు కొంగరి దయాకర్ ఎన్నికయ్యాడు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆన్లైన్ ద్వారా ఓటింగ్ నిర్వహించడంతో దయాకర్ విజయం సాధించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో రేసులో ముగ్గురు పోటీ పడగా ఎట్టకేలకు దయాకర్ అందరి సహకారంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి చేరవేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా కల్పించారు. గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీ బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

## అటవీ సంపదను కాపాడుకోవాలి

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :

అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ ఆర్ వో సందీప్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇందుప్రియాల్, మాచినపల్లి గ్రామాల్లో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవంలో భాగంగా అడవుల రక్షణ, వేసవిలో అడవుల్లో అగ్ని ప్రమాద నివారణ, అడవి జంతువుల రక్షణ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టడం వల్ల మానవాళికి ముప్పు ఏర్పడుతుందని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడడానికి అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్లు వేణు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు అరెస్టుకు నిరసనగా... సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

- ప్రశ్నించే ప్రజా గొంతుక హరీష్ రావు
- అక్రమ కేసులు బనాయించడం సరికాదు
- హరీష్ రావు తక్షణమే విడుదల చేయాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును అక్రమ కేసుల పేరుతో అరెస్టు చేసినందుకు నిరసిస్తూ హరీష్ రావును వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము పాల్పడుతున్న అవినీతి అక్రమాలను సూటిగా ప్రశ్నించిన ఒదుకు గాను సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావును,పాడి కౌశిక్ రెడ్డిని అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని ధ్వజమెత్తారు.తప్పు ఎక్కడుంటే అక్కడ ప్రశ్నించే ప్రజ గొంతుకైన హరీష్ రావును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పురపాలక చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయముద్దీన్ మండల అధ్యక్షుడు శేఖర్ రమణా గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ ఎంపీటీసీలు జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

-బిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి




రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమ కరపత్రాలను దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు, భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. భారత రాజ్యాంగ 75 ఏళ్ళ ఉత్సవాలుగా భారత రాజ్యాంగంలో హక్కులను గ్రామాలలో, పట్టణాలలో యువకులు, నాయకులు విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తూ 60 రోజులపాటుగా కొనసాగుతుందన్నారు, ప్రతి గ్రామం మండలం జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగంపై అవగాహన పెంపొందిస్తామన్నారు, హాస్టల్స్, స్కూళ్లలాల్లో భారత రాజ్యాంగ పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తా మన్నారు, సఫంద వర్గాలు ఈ భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని దళిత బహుజన ఫ్రంట్ తరుపున విజ్ఞప్తి గా చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, విలేకరులు, కనుక స్వామి, శ్రీనివాస్ మహేందర్, గ్రామ యువ నాయకులు బ్యాగరి లింగం బైండ్ల రవీందర్ ఇంద్ర కిరణ్ మాసాన్ పల్లి రాములు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ నేలల దినోత్సవం "నేలల కోసం సంరక్షణ, కొలత, మానిటర్"

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి




ప్రపంచ నేలలో దినోత్సవం సందర్భంగా వ్యవసాయశాఖ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం, తోర్నాల వారి అధ్వర్యంలో గురువారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో మరియు రాయపోల్ రైతు వేదికలో,వడ్డేపల్లి రైతు వేదికలో మరియు అరేపల్లి రైతువేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ డా. ఎస్. శ్రీదేవి గారు "ప్రపంచ నేలల దినోత్సవం, 2024 (డిసెంబర్, 5) యొక్క ముఖ్య ఉద్యేశం "నేలల కోసం సంరక్షణ, కొలత, మానిటర్" గురించి వివరించి ఆరోగ్యకరమైన నేలల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి, చౌడును తగ్గించే మార్గాలు మరియు యాసంగి సాగుకు అనువైన ఆరుతడి పంటల గురించి వివరించారు. అదేవిధంగా రైతులు పత్తి కట్టెను మరియు వరి మోళ్లను పంట పొలంలో కాల్చివేయడం వలన గాలి కాలుష్యంతో పాటు మొక్కలోని పోషకాలు కోల్పోతాయని తెలిపి, యంత్రం ద్వారా ముక్కలుగా చేయడం వలన మొక్కలోని పోషకాలు నేలలో చేరడం వలన ఎరువుల మోతాదు తగ్గించవచ్చని వివరించడం జరిగింది. డా. శ్రీ జయ శాస్త్రవేత్త (మృత్తికా శాస్త్ర విభాగం) మాట్లాడుతూ మట్టి నమూనా పద్ధతి, నేల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. తర్వాత ఏడిఏ బాబు నాయక్ గారు మాట్లాడుతూ జిల్లా రైతులు అందరు మట్టి పరీక్షను తప్పకుండ చేపించుకోవాలని, ఆయిల్ ఫామ్ ను వేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం మరియు ఏరువాక కేంద్రం, తోర్నాల శాస్త్రవేత్తలు డా . సిహెచ్. పల్లవి (మొక్కజొన్న యాజమాన్య పద్ధతులపై), డా. ఈ. ఉమారాణి (పొద్దుతిరుగుడు మేలైన రకాలు), డా. డి. శ్వేత (పొద్దుతిరుగుడులో కలుపు మరియు ఎరువుల యాజమాన్యం) , సిద్దిపేట భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వడ్డేపల్లి రైతు వేదికలో ప్రపంచ నేలల దినోత్సవం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత, స్వర్ణలత , రజిత , ప్రవీణ్ మరియు ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

**-మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి**

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి

సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు.ఐదు సంవత్సరాలలోపు పిల్లలను తప్పనిసరిగా



అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐకెపి సీసీలు కిష్టయ్య, రవీందర్, రాజేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, అంగన్వాడీ టీచర్లు ఆగమ్మ, రేఖ, పద్మ, సంతోష, ఆశ వర్కర్లు యాదమ్మ,భాగ్య లక్ష్మి ,రజిత, గర్భిణి, బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హక్కుల ఉద్యమం రాజకీయ పోరాటమే.

**-ఢిల్లీ ధర్నాలో డిబిఎఫ్ నేతలు కొరివి వినయకుమార్**

**-పెద్ద లింగన్న గారిశంకర్**

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి

జాతీయ గ్రామీణ ఉపాధి హామి హక్కుల పరిక్షణ కొసము జరుగుతన్న ఉద్యమం రాజకీయ పోరాటమెనని దళిత బహుజన ఫ్రంట్ వస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్,పి.శంకర్ లు అన్నారు.గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని ఎత్తివేతకు కేంద్రప్రభుత్వం చెస్తున్న కుట్రలను మానుకొవాలని, బడ్జెట్ పెంచాలని డిమాండ్ చెస్తు గురువారం ఢిల్లీలో జంతర్ మంతర్ లో ప్రారంభమైన ధర్నాలో డిబిఎఫ్ నేతలు వినయ్ కుమార్,శంకర్ లు మాట్లాడుతూ నిధుల కేటాయింపును తగ్గిస్తున్నారని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో కనీసం పని డిమాండ్ చేసిన వారందరికీ చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన 100 రోజుల పనిని అందించడానికి బడ్జెట్ జిడిపి కనీసం 2 శాతం ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు లు చెసినప్పటికి ప్రస్తుత బడ్జెట్ కేటాయింపు కేవలం .86,000 కోట్లు మాత్రమేనన్నారు.. ఇది సగటు ఉపాధిహామి వేతన రేటుతో 34 రోజులు పని దినాలు కల్పించెందుకు మాత్రమే సరిపోతుందన్నారు. ఉపాధి హామి వేతన వేతనాలు చట్టబద్ధమైన కనీస వ్యవసాయ వేతనాల కంటే తక్కువగా ఉన్నాయన్నారన్నారు. కనీస రోజు వారీ వేతనం కనీసం 800 వందలకు పెంచాలని డిమాండ్



చేశారు.సకాలంలో వేతనాలు చెల్లించాలన్నరు. నిధులు తగినంతగా ఉన్నప్పుడు మాత్రమే వేతనాలు సకాలంలో చెల్లించడం సాధ్యమ వుతుందన్నారు. అధికారిక మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్రాల నుండి ఎలక్ట్రానిక్ ఇన్వాయిస్ లను స్వీకరించిన 7 రోజుల లోపు కేంద్ర ప్రభుత్వం వేతనాలను బదిలీ చేయాలన్నారు. అధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేయడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పనులు కల్పించ కుండానే దేశ వ్యాప్తంగా పది కొట్ల మంది కూలీల పేర్లను జాబ్ కార్డుల నుండి తొలగించడం చట్ట విరుద్ధమన్నారు.ఈ ధర్నాలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఏగొండ స్వామి,పులి కల్పన ,రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్, చుంచు రాజేందర్ ,లిబిటెక్ ఇండియా ప్రతినిధి చక్రధర్ బుద్ధ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన ఏర్పుల నర్సింలు (41) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్ది కాలంగా నర్సింలు మద్యానికి బానిసై కూలి పనికి వెళ్లకుండా గ్రామంలోని ఖాళీగా తిరుగుతున్నాడు. అసలే పేదరికం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారడంతో తరచూ భార్య, కుటుంబ సభ్యులతో గొడవపడుతుండేవాడు. బుధవారం నర్సింలు భార్య భాగ్యలక్ష్మి ఉదయం 10:00 గంటలకు గ్రామంలో కూలీ పనులకు వెళ్ళింది.ఎవరు లేని సమయంలో నర్సింలు పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కూలీ పనుల వద్దకు వచ్చి మీ భర్త ఇంటిదగ్గర ఏదో గుర్తుతెలియని పురుగుల మందుతాగి వాంతులు చేసుకుంటున్నాడని భాగ్యలక్ష్మి కి సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి వెళ్లి చూడగా అక్కడ నర్సింలు పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటున్నాడు. హుటాహుటిన చికిత్స నిమిత్తం 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలి ంచారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి సికింద్రాబాద్ తరలిం చారు. అక్కడ చికిత్స పొందు తూ నర్సింలు బుధ వారం రాత్రి మృతి చెందాడు. కాగా మృతుడు నర్సిం లుకు భార్య భాగ్య లక్ష్మి, ఇద్దరు కుమారు



లు కార్తీక్, పవన్ కుమార్, కూతురు వైష్ణవి ఉన్నారు. మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగడం వల్ల నర్సింలు మృతి చెందాడని మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఏఎస్ఐ అమృత్ తెలిపారు.

## నియామక ఉత్తర్వులు అందుకున్న విజయ్



రాయపోల్ /దౌల్తాబాద్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :

దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారాస్ పూర్ గ్రామానికి చెందిన నీరుడి విజయ్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 నోటిఫికేషన్ లో ఉద్యోగం సాధించాడు. కాగా మంగళవారం తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ సంకల్ప సభలో నియామక ఉత్తర్వులు అందుకున్నాడు. కాగా ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నోటిఫికేషన్ లో ఎంపికైన ఎనిమిది వేలకు పైగా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. కాగా విజయ్ గజ్వేల్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల ( ఎడ్యుకేషన్ హబ్) లో పోస్టింగ్ పొందినట్లు ఒక ప్రకటనలో తెలిపాడు. కాగా మారుమూల ప్రాంతానికి చెందినప్పటికీ అటు పేదరికం ఇబ్బంది పెట్టిన తట్టుకొని నిలబడి ఉద్యోగం సాధించిన విజయ్ ను మాజీ సర్పంచ్ లు దార సత్యనారాయణ, యాదగిరి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ స్వామి, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు.

## బాంగ్లాదేశ్ హిందువులపై దాడులు అమానుషం

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

రాయపోల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి



హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషం అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు అన్నారు. ఈ సందర్భంగా గురువారం అద్దాల మందిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఉన్న హిందువులందరు సంఘటితం కావాలన్నారు. బాంగ్లాదేశ్లో ఉన్న హిందువులపై దాడులు సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు నిమిషాలు దేశ భద్రత బలగాలను బాంగ్లాదేశ్ పంపితే ఆ దేశం రూపు రేఖలు లేకుండ పోతుందన్నారు. హిందువులు ఐక్యంగా ఉండి సనాతన ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకోవాలన్నారు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. ప్రపంచ దేశాలు సైతం హిందూ ధర్మాన్ని గౌరవిస్తున్నాయన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్

పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గురువారం పట్టణ కేంద్రం లో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహిం చారు. స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులను పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, పురపాలక అధికారులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

తాండూర్ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి :



వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా అదృశ్యం అయినా ఘటన చోటు చేసుకుంది. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గౌతాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరీ స్వప్న అనే మహిళా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఈ నెల 4న బయటికి వెళ్లినట్లు అదృష్టమైన మహిళా భర్త మ్యాతరీ శ్రీనివాస్ గురువారం రోజు కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రకృతి వ్యవసాయం చేద్దాం తులసి ఎం ఏ ఓ



బొమ్రాస్‌పేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

ప్రపంచ మృత్తిక(నేల) ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలో, రైతులకు నేల ఆరోగ్యాన్ని వాడుకోవడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిని తులసి మాట్లాడుతూ ఆధునిక యుగంలో అధిక దిగుబడి కోసం అనేక రసాయనిక ఎరువులు, మందులు వాడడం ద్వారా స్వల్పకాలిక అధిక దిగుబడి రావచ్చు కానీ భవిష్యత్తులో భూమి యొక్క సారం తగ్గి, మట్టి యొక్క నాణ్యత తగ్గుతుంది కాబట్టి రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ తులసి,ఎ ఈ ఓ లు స్వాతి, పవన్ మరియు జగదీష్ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఎన్నిక...



చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 05 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్య నాయక్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షులుగా శశిధర్, కె.రాందాస్, ప్రధాన కార్యదర్శి సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వి.గోపాల్, ఉపాధ్యక్షులు ఎం.హరిప్రసాద్,కార్యదర్శి కె.సంతోష్,ప్రచార కార్యదర్శి ధారాసింగ్, సాంస్కృతిక కార్యదర్శి శివరాం,సంఘం నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిమ్య నాయక్ మాట్లాడుతూ...ఫిబ్రవరి 15వ తేదీన జరుపుకునే సంత్ సేవాలాల్ జయంతి రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తి ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల ప్రజాజ్యోతి :




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేబర్తిలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రభాను ఖాదిర్ ఉపాధ్యాయులు కలిసి రేబర్తి ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి ఉద్యోగ పదోన్నతి కోరే వారికి గృహిణిలకు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం అని అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు ఈనెల 11 వ తారీకు వరకు తుది గడువు ఉన్నందున అందరూ గడువు లోపల అడ్మిషన్లు పొందాలని కోరారు ఈ సందర్భంగా పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రభాను మాట్లాడుతూ చదువు ద్వారా మన యొక్క భవిష్యత్తును గొప్పగా నిర్మించుకోవచ్చు అని అన్నారు. 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓపెన్ స్కూల్ పదవ తరగతికి అర్హులని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్ కుమార్, చంద్రారెడ్డి. శ్రీనివాసరెడ్డి, కవిత తిరుమలేష్, నస్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరని కోరారు 7893597519, 9948250886

## గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి



ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని పెర్కంపల్లి తండా, పెర్కంపల్లి, ఎన్నేపల్లి, అగ్గనూర్, మల్రెడ్డిపల్లి, జుంటుపల్లి, పగిడిపల్లి, రేలగడ్డ తండా, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, గిరిజాపూర్, చెన్నారం, అక్కంపల్లి, లక్ష్మీనారాయణపూర్, జక్కేపల్లి, ముకుందాపూర్, హాజీపూర్,కిష్టాపూర్ గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవ సందర్భంగా పర్యటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఆయనకు గ్రామస్తులు, మండల పార్టీ నాయకులు ఘ నంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మహిళల అభివృద్ధి తమ లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే నెరవేరుస్తామని అన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే నన్నుసంప్రదించండి మీకు పనులు చేసే బాధ్యత నాది అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటి వరకు ఐదుచేశామని మిగిలినవి అతి తొందరలో అమలు చేయనున్నామన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రైతులందరికి త్వరలోనే రైతు భరోసా వేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ, రైతు భరోసా తొందరలోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. మీకు ఎలాంటి పనులు ఉన్న సిఎంతో మాట్లాడి చేపించే భాధ్యత నాదేనని అన్నారు. ఈ కార్యక్రమ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మారె కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న ప్రభాకర్ అనే వ్యక్తి ఈరోజు మరణించడం జరిగింది



మర్పల్లి మండల మోమిన్పేట్ డిసెంబర్5 (ప్రజా జ్యోతి)

మర్పల్లి మండలం మర్పల్లి గ్రామానికి చెందిన బక్క ప్రభాకర్ అనే వ్యక్తి ఈరోజు రాత్రి నాలుగు గంటల సమయంలో మరణించడం జరిగింది తాను బతికున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పాటుపడి ఉండేవాడని గ్రామస్తులు ఆయనకు ఆర్థిక సాయం చేయాలని చెప్పడం జరిగింది అదేవిధంగా గృహ జ్యోతి పథకం కింద సీఎం రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయలు ఇస్తానని తెలుసుకున్న ప్రభాకర్ తను పాడుపడ్డఇంటిని కూలగొట్టి కొత్తగా నిర్మించడం జరిగింది అంతలోనే ఆయన అనుకోకుండా మరణించడం జరిగింది ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే సీఎం రేవంత్ రెడ్డి గారు ఆ యొక్క గృహానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని గ్రామస్ తెలియజేయడం జరిగింది ప్రభాకర్ అనే వ్యక్తికి ఒక కొడుకు భార్య మాత్రమే ఉన్నారు వారిని ఆదుకోవాలని ఆయన ఆశలు నెరవేర్చాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని గ్రామస్తులు ఇల్లు కడుతున్న సమయంలో మరణించిన ఆయనకు హార్దిక సాయం అందజేయాలని మరుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలియజేయడం జరిగింది.



# ప్రతి రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారిని పరిమళ...**

**-ఘనంగా ప్రపంచ మృత్తిక ( నేల) దినోత్సవం..**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 05 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని చౌడాపూర్ మండల వ్యవసాయ అధికారిని పరిమళ సూచించారు. గురువారం ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో భూసారం విలువల పై మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు భూ సార పరీక్షలు చేయించడం ద్వారా భూమిలో మొక్కకు అందుబాటులో ఉండే మూలకాలు ఎంత మేరకు అం దుబాటులో ఉన్నాయో తెలుసుకోవడంతో పాటు ఎరువులను ఎంత మోతాదులో వాడాలి అనేది రైతులకు తెలుస్తుందన్నారు.భూసార పరిరక్షణ గురించి, మట్టిలో పోషకాల లభ్యతను మెరుగు పరచే పద్ధతులు, భూమి నాణ్యతను పరీక్షించడానికి అవగాహన కల్పించారు.



మట్టిలో సూక్ష్మ పోషక లోపాలను గుర్తించి పరీక్షించే మార్గాలు, సేంద్రీయ వ్యవసాయం పై మార్గదర్శకాలు, పచ్చిరొట్టు పంటల వలన భూమి ఆరోగ్యం మెరుగుపడే మార్గాల పై కూడా అవగాహన కల్పించారు.అనంతరం మట్టి నమూనాలను ఎలా సేకరించాలో రైతులకు తెలియజేసారు.దాని వలన కలిగే లాభాలను రైతులకు ఏవిధంగా మట్టి పరీక్ష చేయించుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాధ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి**

**- టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్ వెంకటేష్**

**యాచారం, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంతో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు అంగోత్ వెంకటేష్ అన్నారు. తక్కల్లపల్లి తండాకు చెందిన రమావత్ అంతిరామ్, అంగోత్ వస్రం అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చుల నిమిత్తమై సీఎంఆర్ఎఫ్ సహాయానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో అంతిరామ్ కు రూ. 21 వేలు, వస్రంకు రూ.6 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కుల్ని వెంకటేష్, మాజీ ఎంపిటిసి వడిత్య దేశ్యా నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ మోతీరాంనాయక్ ఇతరులు కలిసి లబ్ధిదారులకు అందజేశారు.



అనంతరం వెంకటేష్ మాట్లాడారు.సీఎం సహాయ నిధి పేదలకు వరంగా, కొండంత అండగా నిలుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సభావత్ అర్జున్ నాయక్, రమావత్ రాజేందర్, నరేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

# ట్రూజోన్ సోలార్‌ను ప్రారంభించిన సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్

**-ట్రూజోన్ సోలార్ బ్రాండ్ అంబాసిడర్‌గా మహేశ్ బాబు**

**ముషీరాబాద్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

సౌరశక్తి గురించి అవగాహన పెంచడంతోపాటు దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడానికి సౌరశక్తి రంగంలో అగ్రగామిగా ఉన్న సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన కొత్త బ్రాండ్ ట్రూజోన్ సోలార్ ను ప్రారంభించినట్లు సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, ఎండీ భవాని సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రూజోన్ సోలార్ సూపర్‌స్టార్ మహేశ్ బాబుతో భాగస్వామ్యం చేసుకుందన్నారు. గ్రీనర్ ఇండియాను నిర్మించడంలో ఈ బ్రాండ్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. 2025 నాటికి దేశంలోని టాప్ 5 సోలార్ ఇపీసీ కంపెనీల్లో ఒకటిగా నిలిచే లక్ష్యంతో ఈ బ్రాండ్ అంతర్జాతీయ విస్తరణకు కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యంపై మహేశ్ బాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా, ట్రూజోన్ సోలార్



అందిస్తున్న అధిక నాణ్యత గల సౌరశక్తి పరిష్కారాలు సమాజం కోసం ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ఇందులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. ఐఆర్‌సిఎస్ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా, ఐఏఎస్(రిటైర్డ్) మాట్లాడుతూ ఇది ఒక బ్రాండ్‌ను ప్రోత్సహించడం కంటే, ఒక బెటర్ ఫ్యూచర్ కోసం అందరి తరపున ప్రామాణికమైన చర్యలు తీసుకోవడమేనని తెలిపారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (టీ కి హట్) ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన (టీ కి హట్) ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బాచుపల్లి గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్ పంపిణీపై ప్రత్యేక బృందాల పరిశీలన

**-అంతారంలో పెన్షన్ పంపిణీపై ఆరా తీస్తున్న కేంద్ర పరిశీలకులు**



**తాండూర్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు అందిస్తున్న ఆసరా పెన్షన్ల పంపిణీ పై కేంద్రా పరిశీల కుల బృందం తాండూర్ మండలం అంతారం గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా కేంద్ర పరిశీలకుల బృందం అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి ఏ మేరకు ఆసరా పెన్షన్లు అందుతున్నాయనేదాని పై లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాండూరు మండలంలోని బెల్కటూర్, మల్కాపూర్, కొత్లాపూర్ అంతారం గ్రామాలను సందర్శించినట్టు ఎంపీడీవో చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

## 4 ఉద్యోగాలు సాధించిన చిలుకూరు గ్రామ టీటీ తీగపురం సౌమ్యా రెడ్డి

**మొయినాబాద్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన గడ్డం సౌమ్య రెడ్డి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సెలక్ట్ అయ్యి గెజిటెడ్ పోస్టును దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ సాధించారు. 2024 జూలై నెలలో వీరు గురుకులాల్లో టీజీటీ, పీజీటీ, జెఎల్ మూడు ఉద్యోగాలు సాధించారు. 2022లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జువాలజీలో గోల్డ్ మెడల్ సంపాదించుకున్న సౌమ్య రెడ్డి భర్త శ్రీధర్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.




## సీఎం కప్ క్రీడల్ని విజయవంతం చేయాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**- క్రీడా నైపుణ్యాలకు వేదిక కానున్న సీఎం కప్ క్రీడలు**

**- క్రీడాకారులు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి**

**యాచారం, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

క్రీడారంగంలో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు సీఎం కప్ క్రీడలు వేదిక కానున్నాయి. సీఎం కప్ -2024 క్రీడల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బాలురకు బాలికలకు గ్రామస్థాయి, మండల స్థాయి సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి గురువారం తెలిపారు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో అథ్లెటిక్స్, పుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్ణీత వ్యవధిలో సీఎం కప్ 2024 తెలంగాణ ద్వారా ఆన్లైన్లో క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. 10, 11, 12న మండల స్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సహనం, చురుకుదనం, ఏకాగ్రత, క్రమశిక్షణ, వంటి లక్షణాలు క్రీడల వల్లే పెంపొందు తాయని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని తద్వారా గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడల్ని క్రీడాకారులు విజయవంతం చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీకి యువ నాయకులె వెన్నెముక

**- ఎమ్మెల్యే మల్లెడ్డి రంగారెడ్డి**



**యాచారం, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించి వివిధ హెూదా పొందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కష్టపడి పని చేశారని అన్నారు.యువ నాయకులంతా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటివారని రానున్న రోజుల్లో యువతకు ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ లోక్సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన స్ఫూర్తితోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల, మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనీష్ రెడ్డి, దండిగా బిక్షపతి, రావుల రాఘవ కురుమ, హనుమండ్ల విష్ణు, ఎం.డి అబ్రర్, జయప్రకాశ్ పాశం, తుమ్మల ప్రణీత్, నితిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకూరు గురుకులాల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**- ఐఏఎస్ అలుగు వర్షిణితో కలిసి తనిఖీ చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**




**చేవెళ్ల డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలను తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకులాల ముఖ్య కార్యదర్శి ఐఏఎస్ అలుగు వర్షినితో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల నిర్వహణ తాగునీటి సౌకర్యం విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం నాణ్యత గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసు కున్నారు. స్టోర్ రూమ్ ని తనిఖీ చేసి పప్పుదినుసులు బియ్యం కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వాయిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ దర్శన్, మహేందర్ ముదిరాజ్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ ఓ నీరు వద్దు మిషన్ భగీరథ నీరు ముద్దు

**-కెమికల్ నీరు తాగి అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవద్దు**
**-సహజమైన భగీరథ నీరును సేవించండి**
**-పెద్ద మంగళారం గ్రామంలో అవగాహన సదస్సు**
**- ఇమ్రాన్ అహ్మద్ మిషన్ భగీరథ ఏఈఈ**




**మొయినాబాద్ డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి)**

ఆర్ఓ నీరు వద్దు మిషన్ భగీరథ నీరు ముద్దని మిషన్ భగీరథ ఏఈఈ ఇమ్రాన్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో మిషన్ భగీరథ ఏఈఈ ఇమ్రాన్ అహ్మద్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు ఇంటిటికి తిరిగి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజంగా లభించే పవిత్రమైన నది జలాలలు, అంతర్జాతీయ ప్రమాణాల ఫిల్టర్ల ద్వారా బ్యాక్టీరియా వైరస్లను తొలగించి శరీరానికి కావలసిన లవణ ఖనిజాలు, మెగ్నీషియం, సోడియం, పొటాషియం సమపాళ్లలో ఉండేలా భగీరథ వాటర్ అందజేస్తున్నారని అన్నారు.ఈ నీరు ద్వారా అవయవాల పనితీరు మెరుగుపరిచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.శుద్ధి చేసిన త్రాగునీరు ఇంటింటికి నల్లాల ద్వారా అందజేస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి భగీరథ నల్ల నీరు త్రాగాలని సూచించారు. ఆర్ ఓ డబ్బా నీళ్ల లవణాలు తొలగించడం ద్వారా క్షరత్వం తగ్గి యాసిడ్ గా శరీర అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందిని అన్నారు. హానికరమైన రసాయనాల మిశ్రమం ద్వారా ఎముకలలో బలహీనత ,అవయవాలలో అనారోగ్యాన్ని తలెత్తి విషపు ఆరో వాటర్ ని సేవించవద్దని ప్లకార్డ్ల ద్వారా గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు మిషన్ భగీరథ ప్రాధ్యాన్యత వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకయ్య, అంగన్వాడీ టీచర్ అనిత, గ్రామపంచాయతీ సిబ్బంది ,విద్యార్థులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ను బద్నామ్ చేస్తే ఖబర్దార్ యాదయ్య

**- బిఆర్ఎస్ లో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హైవే గురించి ఎందుకు ప్రస్తావించలేదు**
**- బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**




**చేవెళ్ల డిసెంబర్ 5(ప్రజా జ్యోతి):**

బీజాపూర్ హైవే పైన ఆలూర్ గేట్ దగ్గర జరిగిన రోడ్ ప్రమాదం నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే యాదయ్య గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి సోయిలేకే ఈ పరిస్థితి అని చేసిన వాఖ్యలను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్రంగా వ్యతిరేకించారు. గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికారం పోగానే కాంగ్రెస్ లోకి ఏమి ఆశించి పోయావో ప్రజలకు చెప్పాల్సిన అవసరముందన్నారు. వలసపక్షిలా పార్టీలు మారుతూ...ఊసరవెల్లి రంగుల మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ముఖ్యంత్రి స్పీకర్ ప్రయాణించే ప్రధాన రహదారి ఇంత దారుణంగా ఉండడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యంమన్నారు. బిఆర్ఎస్ నుండి రెండుసార్లు ఎమ్మెల్యే ఉన్న ఏనాడు ప్రభుత్వంలో రోడ్ ప్రస్తావన తేలేదన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఎం చేశావాన్నారు. బిఆర్ఎస్ ను విమర్శించడం తిన్నింటి వాసాలు లెక్కపెట్టడమే అన్నారు. మీ కుటుంబానికి ఇద్దరు జడ్పీటీసీ, ఒక్కరు ఎంపీపీ పదవులనిచ్చింది బిఆర్ఎస్ అని మర్చిపోవద్దన్నారు. వేల సంఖ్యలో ప్రమాదాలు, వందల సంఖ్యలో మరణాలు జరుగుతున్నా బీజాపూర్ హైవే గురించి అసెంబ్లీలో మాట్లాడిందేలేదన్నారు. పదకొండు సంవత్సరాలు స్థానిక శాసనసభ్యులగా ఉంటూ పదవుల కోసమే పైరవీలు చేసింద్రన్నారు. నియోజకవర్గంలో ఉద్యమ పార్టీని సర్వనాశనం చేసింది యాదయ్యని ఆరోపించారు. పార్టీ నిర్మాణం కోసం పనిచేసిన కార్యకర్తను ఉద్యమకారుల పట్టించుకోలేదన్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నందుకే మన్నెగూడ నుంచి కొడంగల్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తియిందన్నారు. చెట్లు నరుకొద్దని ఎన్ జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఆటంకం సృష్టిస్తే ప్రజలకోసం పోరాటం చేయాల్సింది పార్టీ మారక నెపం బిఆర్ఎస్ పై ఏయడం సరికాదన్నారు. చిత్తశుద్ధి తో ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి చెట్లకు బదులు చెట్లు నాటడానికి ఎన్జిటిని ఒప్పించాలన్నారు. లేదంటే ప్రభుత్వంలో తీర్మానం చేసి స్వచ్ఛందంగా రండి చెట్లు నరికేద్దామన్నారు. అయితే ఒక కేసు అయితది. ప్రమాదంలో ప్రాణం పోయినోళ్లకు నష్టపరిహారం ఇస్తే ప్రాణాలు తిరిగి రావన్నారు. బిఆర్ఎస్ ను బద్నామ్ చేస్తే ఖబర్దార్ యాదయ్య! గ్రామాల్లో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ వి నాయకులు ఆసిఫ్, నరేష్, పృథ్వి, తేజ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో ప్రతి ఒక్కరికి సహాయం చేసే గొప్ప నాయకుడు మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 5(ప్రజా జ్యోతి )**

చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 125- గాజుల రామారం డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ కు చెందిన మహ్మద్ గౌసుద్దీన్ తండ్రి మహ్మద్ శంశుద్దీన్ (రూ. 1,00,000/-), 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ చెందిన జి.అశోక్ కేరాఫ్ జి.విజయ్ కుమార్ (రూ. 1,15,000/-) ల ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించిన 2.15 లక్షల రూపాయలు (1.00 లక్షలు, 1.15 లక్షలు) విలువగల రెండు ఎల్వోసీ చెక్కులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ ,అడ్వకేట్ కమలాకర్ ,మక్సూద్ అలీ, బాధిత లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసుల ఆరోగ్య పరిస్థితిపై మా నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్తే వెంటనే స్పందించే గొప్ప మనసున్న నాయకులు మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఇర్ఫాన్, శౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 5( ప్రజాజ్యోతి )**

విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమ నిబంధనలపై కనీస అవగాహన పెంపొందించు కోవాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం హయత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల కల్ప బ్రాంచ్ లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సేఫ్ ఇండియా అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ నరసింహారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ బాలురైన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని సూచించారు. మన నిర్లక్ష్యం ఫలితంగాఎంతో విలువైన నిండు ప్రాణాలు ఫణంగా పెట్టవలసి వస్తుందన్నారు. ఒకరి నిర్లక్ష్యం ఫలితంగా ఎదుటి వారి కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని, అవసరం అయితే తప్ప వాహనాన్ని బయటకు తీయక పోవడమే మంచిదన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



కల్పించేందుకు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల అవగాహన పెంచుకొని స్నేహితులకు శ్రేయోభిలాషులకు చుట్టుపక్కల వాళ్లకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలన్నారు. అనంతరం రీజినల్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన పెంచుకుంటే రోడ్డు ప్రమాదాల నివారణలోమనం కొంత కీలకపాత్ర పోషించగలమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవికుమార్, శ్రీ చైతన్య పాఠశాల కల్పా బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి కిరణ్మయి, డీన్ ఉమాకాంత్, ఏవో శేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**ఘట్కేసర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్ విద్యార్థి అదృశ్యంపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కీసర మండలం భోగరం గ్రామానికి చందిన దుర్గం ఐలయ్య(45) కుమారుడు శివ కిరణ్(16) ఘట్కేసర్ లో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో భోగరం గ్రామానికి చెందిన బాలరాజు అనే వ్యక్తి విద్యార్థిని ఘట్కేసర్ బస్సు స్టాండ్ లో వదిలి వెళ్లాడని సాయంత్రం ఇంటికి రాకపోగా బంధువులందరికి ఫోన్ చేసి అడగగా రాలేదని తెలిసింది. కళాశాల వారిని కూడా సంప్రదించగా కాలేజీకి రాలేదని తెలిసింది తిరిగి శివ కిరణ్ తిరిగి ఇంటికి రాకపోవడంతో గురువారం పోలీసులను సంప్రదించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రజా సామ్రాజ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూని చేస్తుంది: హరీష్ రావు



## -ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టులతో బి.ఆర్.ఎస్ నాయకుల ఉద్రిక్తత

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని,ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపించే విధంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం అనే 7వ గ్యారెంటీ ఇస్తున్నామని చెప్పి రాష్ట్రంలో పేదల రాజ్యం స్థానంలో ఎమర్జెన్సీ రాజ్యం సాగిస్తున్నాదని దుయ్యబట్టారు. బుధవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకున్న వివాదం నేపథ్యంలో బంజారాహిల్స్ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు చేయడంతో గురువారం ఉదయం కొండాపూర్ లోని నివాసంలో కాశిక్ రెడ్డిని అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంతకు ముందు కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు పెద్దఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నట్లు సమాచారం తెలుసుకున్న మాజీమంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు టి హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి తదితరులు కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకొని అరెస్టును అడ్డుకున్నారు. దీంతో పోలీసులు హరీశ్ రావును, జగదీశ్వర్ రెడ్డిలను ముందస్తుగా అరెస్టు చేసి గచ్చిబౌలి, రాయదుర్గం పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సైతం అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. హరీశ్ రావు అరెస్టు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు చేరుకొని హరీశ్ రావును పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకొని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. హైడ్రామాగా బిఆర్ఎస్ నేతల అరెస్టులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన విధులకు ఆటంకం కలిగించారని, దురుసుగా ప్రవర్తించారంటూ బంజారాహిల్స్ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదుతో కౌశిక్ రెడ్డితో పాటు 20మందిమీద కేసు నమోదైంది. ఈ కేసులో కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు బంజారాహిల్స్ పోలీసులు, గచ్చిబౌలి పోలీసులు గురువారం ఉదయం కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. దీంతో మాజీ మంత్రులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డిలు కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకొని ఆందోళనకు దిగారు. అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా సైబరాబాద్ పోలీసులు ముందస్తుగా హరీశ్ రావును,



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులను అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, జగదీశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో బిఆర్ఎస్ నాయకుల అరెస్టు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు వచ్చి హరీశ్ రావును పరామర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ స్పీకర్ మధుసూధనా చారి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్రెడ్డి, నిరంజన్రెడ్డి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద, తదితరులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు వచ్చి హరీశ్ రావును పరామర్శించారు. మరోవైపు హరీష్ రావు అరెస్టు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం మాటున పోలీసు రాజ్యం నడిపిస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దుయ్యబట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు వచ్చిన కవిత తమ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి స్థానిక ఎసిపి అపాయింట్మెంట్ తీసుకొని ఫిర్యాదు చేసేందుకు వెళ్లారని, కానీ బంజారాహిల్స్ సిఐ ఫిర్యాదు తీసుకోకపోవడంతోనే ప్రశ్నించడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఎమ్మెల్యే మీద అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఉదయం 10 గంటలకు కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి ఇప్పటి వరకు రిమాండ్ కు తరలించకపోవడం కుట్రపూరితమని, ఉదయం నుంచి సెక్షన్లు మారుస్తున్నారని వాపోయారు. అక్రమ కేసులు, అరెస్టులు తెలంగాణ ఉద్యమకారులకు కొత్తకాదని, అరెస్టు చేసిన కౌశిక్ రెడ్డిని, ముందస్తు అరెస్టు చేసిన తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుతో అర్థం చేసుకోవచ్చున్నారు. ఎఫ్ఐఆర్ కాపీ అడిగెతే తమను అదువులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారన్నారు. ప్రజా సమస్యల మీద పోరాటాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణం కోసం రిలే నిరాహార దీక్షలు




**ఘట్కేసర్, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పట్టణ పరిధిలో ఆర్ఓబి నిర్మాణం పూర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ జేఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. జేఏసి తలపెట్టిన ఈ రిలే నిరాహార దీక్షలకు సీనియర్ నాయకులు, కుల సంఘాలు, వ్యాపారులు, ప్రజలు మద్దతు తెలుపుతున్నారని కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి అన్నారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల రెడ్డి సంఘం నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పలుగుల శ్రీకాంత్ రెడ్డి, కొమ్మిడి రాజేశ్వర్ రెడ్డి, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విక్రమ్ రెడ్డిలు కూర్చున్నారు. అలాగే ఆర్య వైశ్య సంఘం సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా, పసునూరి చంద్రశేఖర్ గుప్తా, రవ్వ శరత్ బాబు గుప్తా, పసునూరి వెంకటేష్ గుప్తా, పూల విశ్వనాథ్ గుప్తా, ములుగు రాములు గుప్తా, బచ్చు అవినాష్ గుప్తా తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు

# విద్యుత్ తీగలు తగిలి షాక్ తో వ్యక్తి మృతి, ఇద్దరికి గాయాలు

**పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్గోముల్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం వ్యక్తి పొలంలో మందు చల్లుతున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలిన షాక్ తో మృతి చెందారు. చెన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం బార్లపల్లి గ్రామ శివారు లోని రామచంద్ర రెడ్డి చెందిన పొలంలో కంది పంటకి మందు కొట్టడానికి అదే గ్రామానికి చెందిన పమేనా రామకృష్ణ రరెడ్డ (58) కొంగి నరసింహులు (45) ఉలచల రామస్వామి ట్రాక్టర్ తీసుకొని వెళ్ళినారు. వీరిలో రామస్వామి ట్రాక్టర్ నడుపుతుండగా నర సింహులు, రామకృష్ణ రెడ్డి ఇద్దరు కంది పంట కి మందు కొడుతున్న క్రమంలో పొలం నున్న కరెంట్ వైర్లు ప్రమాదవశాత్తూ రామకృష్ణ రెడ్డి కి తగలగా రామకృష్ణ రెడ్డి అక్కడికక్కడే మరణించాడు. నరసింహులు అలాగే రామస్వామి కి గాయాలు కాగా వెంటనే వారిని వికారాబాద్ హాస్పటల్ కి తరలించారు. రామకృష్ణ రెడ్డి కుమారుడు బుచ్చి రెడ్డి పిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.